


TGTEL/25/A31

# నేటి దిక్సూచి

తెలుగు దిన పత్రిక




ప్రచురణ. రంగారెడ్డి, సంపుటి:01 సంచిక :170 ఎడిటర్ పి. అలివేలు పేజీలు : 04, వెల. 2రూ/ శుక్రవారం- 17- జూలై- 2026

## సొంత పార్టీ నేతపై వేటు.. అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్




- తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావు లేదన్న విజయ్
- ప్రజలకు జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని వెల్లడి
- అవినీతికి పాల్పడేవారికి రెండో ఛాన్స్ ఉండదని స్పష్టీకరణ

ఢిల్లి : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పాలనా దృక్పథం ఏంటో మరోసారి చూపించారు. అవినీతి, అధికార దుర్వినియోగంపై తన మంత్రులకు, ప్రభుత్వ యంత్రాంగానికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. తన ప్రభుత్వంలో లంచాలకు, అవినీతికి తావులేదని...

## నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం
## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు


- భోగాపురం విమానాశ్రయం నిర్మాణ పనులు పూర్తయ్యాయన్న రామ్మోహన్ నాయుడు
- ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించాలని కోరాం
- తేదీ ఖరారైన వెంటనే నెల రోజుల్లో విమాన కార్యకలాపాలు ప్రారంభిస్తామని వ్యాఖ్య



అమరావతి : నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఉడాన్ 2.0 పథకం అమలు తీరుతెన్నులపై వర్క్‌షాప్‌లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని, డీజీసీఏ అనుమతులు వచ్చాయని చెప్పారు. ఉత్తరాంధ్రతో పాటు ఏపీకి ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ ప్రాజెక్టును ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా ప్రారంభిస్తేనే న్యాయం జరిగినట్లని అభిప్రాయపడ్డారు. మిగతా..2లో

## ట్రంప్‌ను అంతం చేస్తాం.. ఇరాన్‌లో హోర్డింగ్‌పై హెచ్చరిక

శవపేటికలో ట్రంప్ ఉన్నట్టున్న చిత్రాన్ని ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఓ హోర్డింగ్‌పై ప్రదర్శించడం ప్రస్తుతం కలకలం రేపుతోంది.



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శవపేటికలో ఉన్నట్టున్న చిత్రాన్ని ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోని ఓ హోర్డింగ్‌పై ప్రదర్శించడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. ట్రంప్‌ను అంతం చేస్తామన్న హెచ్చరికను ఇంగ్లిష్, పర్షియన్ భాషల్లో చిత్రంపై రాశారు. ఎంఘెలాబ్ స్క్వేర్ ప్రాంతంలోని ఓ హోర్డింగ్‌పై ఈ వార్నింగ్‌ను ప్రదర్శించారు. మినాబ్‌కు చెందిన చిన్నారుల స్మృత్యర్థం అని కూడా చిత్రంపై రాశారు. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై జరిగిన తొలి దాడిలో మినాబ్ నగరంలోగల ఓ స్కూల్లోని విద్యార్థులు కూడా మరణించిన విషయం తెలిసిందే. ఈ ఘటనను ఉద్దేశిస్తూ బిల్‌బోర్డుపై మిగతా..2లో

## హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు
## కేంద్రమంత్రి బండి సంజయ్




- కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

హైదరాబాద్, జులై 16 : భాగ్యనగరంలోని పాతబస్తీ సైదాబాద్‌లో ఉన్న సక్సెస్ స్కూల్‌లో రెండోతరగతి చదువుతున్న ఓ హిందూ విద్యార్థికి హోమ్‌వర్క్‌లో కల్మా, సూరహ్ ఫాతిహా చదివి రావాలని స్కూల్ డైరీలో రాశారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కొంతమంది హిందూ సంస్కృతిపై బలవంతంగా దాడి చేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యం తీరుపై ధ్వజమెత్తారు.

**సెక్యూలర్ సంఘాలు ఎందుకు నోరు మెదపట్లేదు..**

ఈరోజు (గురువారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు.

## కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను
# నాశనం చేశారు..
## మంత్రి ఉత్తమ్ ధ్వజం

కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.



భద్రాద్రి కొత్తగూడెం, జులై 16 కేసీఆర్ హయాంలోని పదేళ్లలో ఇరిగేషన్‌పై లక్షల కోట్లు ఖర్చు చేశారని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కమీషన్లకు కక్కుర్తి పడి నిర్మాణం చేసిన కాళేశ్వరం కూలిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టారని అన్నారు. ఈరోజు (గురువారం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి ఉత్తమ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వం తెలంగాణకు ఎంత నష్టం చేసిందో స్పష్టంగా కనపడుతోందని అన్నారు.

సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేస్తాం..

సీతారామసాగర్ ప్రాజెక్ట్‌ను తప్పకుండా పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలను పారిస్తామని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో సీతారామసాగర్‌కు కనీసం ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సీతారామసాగర్ బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమని అన్నారు. కాళేశ్వరానికి మూడేళ్లలో ఎలా బీటలు

## ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను
# గాలికి వదిలేశారు

- ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు ఆదరించలేదని బీఆర్ఎస్ కక్షగట్టిందన్న పొంగులేటి
- సీతారామ ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపాటు
- అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని ఆగ్రహం



హైదరాబాద్: ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఎప్పుడూ సరిగా ఆదరించడం లేదనే కక్షతోనే... ఆ జిల్లాకు అత్యంత కీలకమైన సీతారామ ప్రాజెక్టుతో పాటు పలు నీటి పారుదల ప్రాజెక్టులను గత పాలకులు గాలికి వదిలేశారని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో కలిసి ఈరోజు ఆయన ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్‌కు ఓట్లు వేయలేదనే కోపంతో... గిరిజనులు అధికంగా ఉండే కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు లైఫ్ లైన్ లాంటి సీతారామ ప్రాజెక్ట్‌కు గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని పొంగులేటి ఆరోపించారు. ప్రాజెక్ట్ ప్రస్తుత పరిస్థితిని చూస్తుంటే కడుపు తరుక్కుపోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించాల్సిన బీఆర్ఎస్ పెద్దలు కడుపులో విషం పెట్టుకుని, మిగతా..2లో

## బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో వర్షాలు..



పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు

ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు లేదా భారీ హోర్డింగ్‌ల వద్ద నిలబడవద్దని హెచ్చరించారు.

అమరావతి :వాయువ్య బంగాళాఖాతంలో, ఉత్తర ఒడిశా-పశ్చిమ బెంగాల్ తీరాలకు అనుకుని స్పష్టమైన అల్పపీడనం (వెల్ మార్క్డ్ లో ప్రెజర్) కేంద్రీకృతమైందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు.. మిగతా..2లో

## పీపీపీతోనే వేగంగా అభివృద్ధి.. 'వీజీఎఫ్ విప్లవం'పై
# సీఎం చంద్రబాబు దృష్టి

- భవిష్యత్తులో వీజీఎఫ్ విప్లవం ఖాయమన్న సీఎం చంద్రబాబు
- ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యంతోనే వేగంగా అభివృద్ధి సాధ్యమని వెల్లడి
- త్వరలో 'పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'కు రూపకల్పన
- పీపీపీ కింద రూ.1.23 లక్షల కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు
- నిరర్థక ప్రభుత్వ ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలని ఆదేశం



అమరావతి: రాష్ట్రంలో అభివృద్ధిని వేగవంతం చేసేందుకు ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానమే కీలకమని, భవిష్యత్తులో వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్)తో కూడిన ప్రాజెక్టులు విప్లవాత్మక మార్పులు తేనున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పీపీపీ ప్రాజెక్టులు, ప్రభుత్వ వ్యయంపై గురువారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. త్వరలోనే 'ఆంధ్రప్రదేశ్ పీపీపీ-వీజీఎఫ్ పాలసీ 1.0'ను కేబినెట్ ముందుకు తీసుకురావాలని, దీనికి సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, మిగతా..2లో



## మొదటిపేజి తరువాయి

# ట్రంప్‌ను అంతం చేస్తాం..
# ఇరాన్‌లో హోర్డింగ్‌పై హెచ్చరిక

### గతంలోనే ఇజ్రాయెల్ హెచ్చరికలు..

ట్రంప్‌ను చంపేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఇజ్రాయెల్ కొద్ది రోజుల క్రితమే యూఎస్‌ను హెచ్చరించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇజ్రాయెల్ నిఘా వర్గాలు అమెరికాను ఈ మేరకు అప్రమత్తం చేసినట్టు తెలుస్తోంది. ట్రంప్‌నకు ముప్పు ఉండవచ్చనే సంకేతాలు అమెరికా నిఘా వర్గాల దృష్టికి కూడా వచ్చినట్టు సీఎన్ఎన్ వార్తాసంస్థ ఒక కథనాన్ని ప్రచురించింది. అయితే, ట్రంప్‌ను అంతం చేసేందుకు ప్రత్యేకంగా కుట్ర జరుగుతోందని ఇజ్రాయెల్ హెచ్చరించడం ఇదే తొలిసారని అమెరికా మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఈ కథనాలు వైరల్ అయిన కొద్ది సేపటికే ట్రంప్ ఇరాన్‌కు గట్టి వార్నింగ్ కూడా ఇచ్చారు. ఇరాన్ వైపు 1000 మిసైల్స్‌ను గురిపెట్టి ఉంచామని అన్నారు. తనను టార్గెట్ చేస్తే మరిన్ని మిసైల్స్ ఇరాన్ వైపు దూసుకొస్తాయని హెచ్చరించారు.

# సొంత పార్టీ నేతపై వేటు.. అవినీతికి పాల్పడే మంత్రులు, ఉద్యోగులకు సీఎం విజయ్ వార్నింగ్

తప్పు చేసిన వారికి రెండో అవకాశం ఉండే ప్రసక్తే లేదని ఈరోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ప్రజలకు పూర్తి పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే తమ లక్ష్యమని చెప్పారు. సొంత పార్టీ నేతపైనే వేటు: ఇటీవల తమిళనాడు వెల్ఫేర్ అసోసియేషన్ చెంగల్పట్టు ఈస్ట్ జిల్లా జాయింట్ సెక్రటరీ వీరాస్వామి (టీవీకే పార్టీ) లంచం తీసుకుంటున్నట్లు ఉన్న ఒక వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. దీనిపై తీవ్ర రాజకీయ విమర్శలు రావడంతో... విజయ్ ఏమాత్రం ఉపేక్షించకుండా ఆయనను పార్టీ ప్రాథమిక సభ్యత్వంతో పాటు అన్ని పదవుల నుంచి తక్షణమే తొలగిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. అనంతరం పోలీసులు కూడా వీరాస్వామిని అరెస్ట్ చేశారు. ఇటీవల కరూర్‌లో జరిగిన ప్రజాసభలో విజయ్ మాట్లాడుతూ ప్రజలకు కొండంత భరోసా ఇచ్చారు. "ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా 'ఇవ్వను' అని చెప్పండి. మీ వెనుక నేను ఉంటాను. ఒకవేళ ఇంకా ఒత్తిడి చేస్తే... ఈ రాష్ట్రాన్ని పాలిస్తున్న విజయ్ మా వెన్నంటి ఉన్నాడని ధైర్యంగా చెప్పండి" అంటూ ప్రజల్లో ధైర్యాన్ని నింపారు. ప్రజా ప్రభుత్వంలో అవినీతిని కూకటివేళ్లతో నిర్మూలించడానికి తాము కట్టుబడి ఉన్నామని... ప్రజల సహకారంతోనే ఈ మార్పు సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. సొంత పార్టీ కీలక నేతపైనే కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా... అవినీతి విషయంలో తాను ఎంత కఠినంగా ఉంటానో విజయ్ చెప్పకనే చెప్పినట్లయింది.

# బంగాళాఖాతంలో అల్పపీడనం.. ఏపీలో వర్షాలు.. ఏ జిల్లాల్లో అంటే..

ఇక, దీనికి తోడు కోస్తాంధ్ర నుంచి తెలంగాణ, మహారాష్ట్ర వరకు ద్రోణి విస్తరించి ఉండటంతో రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు మారనున్నాయని పేర్కొన్నారు. వీటి ప్రభావంతో శుక్రవారం (జూలై 17, 2026) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా మేఘావృతమైన వాతావరణం నెలకొనడంతో పాటు పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించారు ప్రఖర్ జైన్.. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. మిగతా జిల్లాల్లో కూడా కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రఖర్ జైన్ సూచించారు. ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాల సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు లేదా భారీ హోర్డింగ్‌ల వద్ద నిలబడవద్దని హెచ్చరించారు. వర్షాలు, బలమైన గాలుల కారణంగా విద్యుత్ వైర్లు తెగిపడి ఉండే అవకాశం ఉన్నందున అలాంటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మాత్రమే బయటకు వెళ్లాలని, వాతావరణ శాఖ మరియు విపత్తుల నిర్వహణ సంస్థ జారీ చేసే తాజా హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు అధికారులు..

# కేసీఆర్ హయాంలో ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశారు.. మంత్రి ఉత్తమ్ ధ్వజం

మేడిగడ్డ కూడా బీఆర్ఎస్ హయాంలోనే కూలిందని విమర్శించారు. డీపీఆర్‌లో ఉన్న ఫౌండేషన్‌ను మార్చి మరో పద్ధతిలో నిర్మించారని తెలిపారు.

నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారు..

సుందిళ్ల ప్రతిపాదిత స్థలంలో కాకుండా మరో చోట నిర్మించారని మంత్రి ఉత్తమ్ మండిపడ్డారు. రైతుల నుంచి తాము వరి కొనుగోళ్లు చేసి నేరుగా అకౌంట్‌లో డబ్బులు వేశామని వెల్లడించారు. మూడు బ్యారేజీలు టెస్ట్ నడుస్తోందని.. లాజికల్‌గా తమ ప్రభుత్వం నడుచుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యత లోపంతో బ్యారేజీలు నిర్మించారని అన్నారు. కేసీఆర్ హయాంలో లక్షల కోట్లు ఖర్చు పెట్టి ఒక్క ప్రాజెక్ట్ కూడా సరిగా ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిన ఘనత కేసీఆర్ సర్కార్‌దే అని ఎద్దేవా చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని ఉద్ఘాటించారు. రాష్ట్రపాలన మొత్తం ఈ జిల్లా నుంచే కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# ఓట్లు వేయలేదనే కక్షతోనే సీతారామ ప్రాజెక్ట్‌ను గాలికి వదిలేశారు

అబద్ధాలు ప్రచారం చేస్తూ కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల పాలనలో ప్రజల కష్టాలను గుర్తించని నాటి నాయకులు... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూసి జ్ఞానం తెచ్చుకోవాలని హితవు పలికారు. "గత ప్రభుత్వం కట్టిందని మేము ఏ ప్రాజెక్ట్‌ను వదిలేయం. ఎటువంటి భేషజాలకు, పట్టుదలకు పోకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నాం. సీతారామతో పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కూడా పునరుద్ధరించే తపనతో పనిచేస్తున్నాం" అని మంత్రి స్పష్టం చేశారు. దివంగత రాజశేఖర రెడ్డి హయాంలో ప్రాజెక్ట్‌లకు మహర్దశ పట్టినట్లే, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో దశలవారీగా నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. గత పాలకులు ఉన్న నిధులన్నీ కొల్లగొట్టినా... కాంగ్రెస్ ప్రభుత్వం ఆ లోటును భర్తీ చేస్తూ ఒకవైపు సంక్షేమ పథకాలను, మరోవైపు ప్రాజెక్టులను నడిపిస్తోందని పొంగులేటి వివరించారు. గతంలో ఈ సీతారామ ప్రాజెక్ట్‌కు కేవలం రూ. 115 కోట్లు మాత్రమే ఖర్చు చేసి వదిలేశారని... కానీ ఇప్పుడు తమ ప్రభుత్వం నిధులిచ్చి, 1,480 క్యూసెక్కుల నీటిని విడుదల చేసి ఖమ్మం, వైరా, సత్తుపల్లి తదితర ప్రాంతాల తాగునీటి అవసరాలను తీరుస్తోందని చెప్పారు. దీని ద్వారా ప్రస్తుతం 1.25 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తూ కరవు నుంచి రైతులను కాపాడుతున్నామని, అవసరమైతే అదనంగా కూడా నీటిని విడుదల చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం గట్టిగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

# తిరుమలలో ఏమాత్రం తగ్గని రద్దీ... వెంకన్న దర్శనానికి 24 గంటల సమయం

అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు బయట శిలాతోరణం వరకు బారులు తీరాయి. దీంతో తిరుమల కొండ భక్తులతో కిటకిటలాడుతోంది. టీటీడీ వెల్లడించిన వివరాల ప్రకారం, నిన్న (జూలై 15) బుధవారం నాడు మొత్తం 82,255 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 32,683 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. శ్రీవారి హుండీకి ఒక్కరోజే రూ. 3.76 కోట్ల ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. బుధవారం నాడు 2.64 లక్షల మందికి అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అదేవిధంగా, 4.43 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడిన 3,496 మంది భక్తులకు వైద్య సేవలు అందించినట్లు టీటీడీ పేర్కొంది. ప్రస్తుతం సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు శ్రీవారి దర్శనానికి దాదాపు 20 నుంచి 24 గంటల సమయం పడుతోందని, భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ యాత్రను ప్రణాళిక చేసుకోవాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు.

## హిందూ సంస్కృతిపై దాడి చేస్తున్నారు కేంద్రమంత్రి బండి సంజయ్

కల్మా సూరహ్ ఫతే చదవాలని హుకుం జారీ చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. సోకాల్డ్ సెక్యూలర్ సంఘాలు ఎందుకు ఈ విషయంపై నోరు మెదపడం లేదు? అని ప్రశ్నించారు. హిందూ సమాజమంతా ముక్తకంఠంతో ఈ విషయాన్ని ఖండించాలని అన్నారు. సైదాబాద్ సక్సెస్ స్కూల్ యాజమాన్యంపై వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తే... తెలంగాణ అంతటా ఇదే సంస్కృతి విస్తరించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

మజ్లిస్ నాయకులపై చర్యలు తీసుకోవాల్సిందే..

ఆటోడ్రైవర్ భరత్‌ను వేధించిన పోలీసులు, మజ్లిస్ నాయకులపై తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. భరత్ రాసిన దాంట్లో తప్పేముంది? అని ప్రశ్నించారు. హిందువుల గురించి ఉర్దూలో ఆటోల్లో, గోడలపై రాసుకున్న వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదు? అని నిలదీశారు. వాళ్లకో న్యాయం?, భరత్‌కు ఇంకో న్యాయమా? అని ప్రశ్నల వర్షం

# పీపీపీతోనే వేగంగా అభివృద్ధి.. 'వీజీఎఫ్ విప్లవం'పై సీఎం చంద్రబాబు దృష్టి

## మొదటిపేజి తరువాయి

పర్యాటకం సహా వివిధ రంగాల్లో రూ.1,23,229 కోట్ల విలువైన 260 ప్రాజెక్టులు పీపీపీ విధానంలో పురోగతిలో ఉన్నాయని ఆర్థిక శాఖ అధికారులు సీఎంకు వివరించారు. పీపీపీ కింద చేపట్టిన వైద్య కళాశాలల నిర్మాణ విధానాన్ని కేంద్ర ఆర్థిక వ్యవహారాల విభాగం ప్రశంసించిందని, ఈ ప్రాజెక్టులకు రూ.1,468 కోట్ల వీజీఎఫ్ రానుందని తెలిపారు. అలాగే, విజయవాడ, తిరుపతిలోని వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు కేంద్రం రూ.178 కోట్ల వీజీఎఫ్ అందిస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, ప్రతీ ప్రాజెక్టును ఆర్థిక కార్యకలాపాలకు అవకాశం ఉండేలా సస్టైయినబుల్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని సూచించారు. కోస్టల్ టూరిజం ప్రాజెక్టులలో స్థానిక మత్స్యకారులను భాగస్వాములను చేసి వారికి ప్రయోజనం చేకూర్చాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రధాన



దేవాలయాల వద్ద మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం వద్ద నిరుపయోగంగా ఉన్న ఆస్తులను అవకాశాలుగా మార్చుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని బస్టాండ్ల వద్ద ఉన్న భూములను వాణిజ్యపరంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతీ ప్రభుత్వ శాఖ ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఫైనాన్షియల్ ప్లాన్‌ను సిద్ధం చేసుకోవాలని స్పష్టం చేశారు. బలహీన వర్గాల విద్యార్థులను నైపుణ్యం ఉన్న మానవ వనరులుగా తీర్చిదిద్దేందుకు, రెసిడెన్షియల్ హాస్టళ్ల సామర్థ్యాన్ని రెట్టింపు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పాలి: గల్లా జయదేవ్‌ను ఉద్దేశించి మంత్రి నారా లోకేశ్ పోస్ట్

## మొదటిపేజి తరువాయి

అమరావతి: తెలంగాణలో అమరరాజా గ్రూప్ సరికొత్త తయారీ కేంద్రాన్ని (గిగా ఫ్యాక్టరీ) ప్రారంభిస్తున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ ఆ సంస్థకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అమరరాజా సంస్థ ఎదుర్కొన్న ఇబ్బందులను గుర్తు చేస్తూ మంత్రి లోకేశ్ ఎక్స్ వేదికగా ఒక ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు. అమరరాజా అధినేత, మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌కు ఆయన బహిరంగంగా క్షమాపణలు చెప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. జగన్ హయాంలో సొంత రాష్ట్రంలోనే ఎంతో ఆదరణ, ప్రోత్సాహం దక్కాల్సిన అమరరాజా వంటి దిగ్గజ సంస్థ తీవ్ర వేధింపులకు గురైందని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వేధింపుల కారణంగానే ఆ సంస్థ ఏపీ వదిలి పక్క రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు. "గత ప్రభుత్వ దుందుడుకు చర్యల వల్ల జరిగిన నష్టానికి గానూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీకు క్షమాపణ చెప్పాలి" అంటూ అమరరాజా సంస్థ అధినేత, మాజీ ఎంపీ గల్లా జయదేవ్‌ను ఉద్దేశించి లోకేశ్ బహిరంగంగా క్షమాపణలు కోరారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారిందని లోకేశ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో అమరరాజా గ్రూప్ చేపట్టబోయే విస్తరణ పనుల్లో ఆంధ్రప్రదేశ్ మళ్లీ కీలక పాత్ర పోషించాలని, ఇక్కడ మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఆయన ఆకాంక్షించారు.

లోకేశ్ సోషల్ మీడియా పోస్టు ఇలా...

"జయదేవ్ గల్లా, ఆంధ్రప్రదేశ్ మీకు క్షమాపణ చెప్పి తీరాలి. గత నాలుగు దశాబ్దాలుగా అమరరాజా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విజయగాథల్లో ఒకటిగా మాత్రమే నిలవలేదు. అది మన రాష్ట్రానికి అంతకుమించి ఎంతో చేసింది. ప్రపంచ స్థాయి తయారీ పరిశ్రమను సృష్టించింది, వేలాది మందికి ఉద్యోగాలు కల్పించింది, చిత్తూరు జిల్లా పేరును, ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా నిలబెట్టింది. గత ప్రభుత్వ హయాంలో మీ సంస్థ ఎదుర్కొన్న వేధింపులు నిజంగా జరగకూడనివి. సొంత రాష్ట్రంలో పరిశ్రమ పెట్టి, అభివృద్ధి చేయాలనుకున్న ఒక పారిశ్రామికవేత్తకు ప్రోత్సాహం లభించాలి కానీ, బెదిరింపులు కాదు. ఆంధ్రప్రదేశ్‌లో పుట్టిన ఒక కంపెనీ, తన తదుపరి వృద్ధి కోసం మన రాష్ట్ర సరిహద్దులు దాటి చూడాల్సి రావడం నన్ను వ్యక్తిగతంగా ఎంతో బాధిస్తోంది. మేము ప్రజల నమ్మకాన్ని తిరిగి నిలబెడుతున్న ఈ తరుణంలో, నేను మీకు ఒక విషయం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను: ఆంధ్రప్రదేశ్ మరోసారి పరిశ్రమలకు, వ్యాపారాలకు అనుకూలమైన రాష్ట్రంగా మారింది. అమరరాజా



ప్రస్థానంలో అతిపెద్ద, అత్యంత విజయవంతమైన అధ్యాయాలు దాని ప్రయాణం ప్రారంభమైన ఈ రాష్ట్రంలోనే లిఖించబడతాయని నేను ఆశిస్తున్నాను. మా తలుపులు, మా హృదయాలు మీ కోసం ఎల్లప్పుడూ తెరిచే ఉంటాయి. తెలంగాణలో మీరు ఏర్పాటు చేస్తున్న కొత్త పరిశ్రమకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని తన సోషల్ మీడియా పోస్టులో లోకేశ్ పేర్కొన్నారు.

# నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం

## మొదటిపేజి తరువాయి




ప్రధాని పర్యటన తేదీ కోసం వేచి చూస్తున్నామని నెలరోజుల్లో విమానాశ్రయ కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని రామ్మోహన్ నాయుడు స్పష్టంచేశారు.

నెల రోజుల్లో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం : కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

ఉత్తరాంధ్రుల ఎన్నో ఏళ్ల కల భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం. సుమారు రూ.4750 కోట్లతో 2203 ఎకరాలు ఎకరాల్లో దీనిని నిర్మించారు. బోయింగ్ విమానాలు ఎయిర్ బస్, బోయింగ్ విమానాలు సులభంగా ల్యాండయ్యేలా 3,800 మీటర్ల పొడవు, 45 మీటర్ల వెడల్పున కేట్ ఐ -1 రన్‌వే నిర్మించారు. ఐదు వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో 25,000ల టన్నుల సరకు రవాణా టెర్మినల్ నిర్మాణం చేపట్టారు. అంతర్జాతీయ ప్రమాణాలు, అత్యాధునిక, సాంకేతికత, భారీ మౌలిక వసతులతో గడువుకు ముందే నిర్మాణం పూర్తైంది. ఆర్థిక వ్యవస్థకు గ్రోత్ ఇంజిన్‌లా పర్యాటకం సహా పలు రంగాల ప్రగతి సాధనకు గేమ్ ఛేంజర్‌గా మారనుంది. జీఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయంపై ప్రత్యేక శ్రద్ధ చూపింది. సముద్ర తీరానికి సమీపంలో ఉండటంతో ఎగిరే చేప ఆకృతిలో ఈ ఎయిర్ పోర్ట్ ను నిర్మించింది. విమానాశ్రయ టెర్మినల్ సీలింగ్ సంప్రదాయ ముగ్గుల థీమ్‌తో అలరిస్తోంది. దీనికి అనుబంధంగా హోటళ్లు, కమర్షియల్ హబ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లతో జీఎంఆర్ ఏరో సిటీ అభివృద్ధి చేశారు. విశాఖ నుంచి విమానాశ్రయానికి అనుసంధానంగా చేపట్టిన ఏడు రోడ్లలో ఐదు పూర్తయ్యాయి. మిగిలిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తొలి దశలో ప్రయాణికుల సామర్థ్యం ఏడాదికి 60 లక్షల మంది విస్తరణ, రెండో దశలో 1.2 కోట్లకు మూడో దశలో పూర్తి స్థాయి అభివృద్ధితో 1.8 కోట్ల మందికి సేవలు చేరువ చేయాలని లక్ష్యం నిర్దేశించారు. ఈ ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే ప్రయాణికుల రవాణాతోపాటు వ్యవసాయ, సముద్ర, పారిశ్రామిక ఉత్పత్తుల ఎగుమతులు ఊపందుకోనున్నాయి మరోవైపు ఇటీవలే భోగాపురం ఎయిర్‌పోర్ట్ కు కేంద్ర హోంశాఖ కీలక గుర్తింపు ఇచ్చింది. ఇమిగ్రేషన్, విదేశీయుల చట్టం-2025 పరిధిలోకి ఈ విమానశ్రయాన్ని చేర్చింది. ఈ మేరకు కేంద్రం అధికారిక గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో కేటగిరీ-1 విమానాశ్రయాల జాబితాలో భోగాపురం 39వ స్థానంలోకి చేరింది. కేంద్ర హోంశాఖ నిర్ణయంతో ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి అంతర్జాతీయ విమానాల రాకపోకలకు మార్గం సుగమం కానుంది. ఈ నోటిఫికేషన్‌తో ఇమిగ్రేషన్ చెక్‌పోస్ట్‌గా భోగాపురం ఎయిర్‌పోర్ట్ గుర్తింపు పొందింది.

# రాష్ట్రాన్ని దోచేస్తున్నారు.. అప్పుల్లో రికార్డులు సృష్టిస్తున్నారు

## మొదటిపేజి తరువాయి

రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎంపీలు అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేసిన జగన్... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రయోజనాలే పరమావధిగా ఉభయ సభల్లో గళం విప్పాలని పిలుపునిచ్చారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైసీపీ మద్దతుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై జగన్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పోటీ పరీక్షలు నిర్వహించకుండానే డీఎస్పీ పోస్టులను భర్తీ చేయడం రాష్ట్ర చరిత్రలోనే ఒక పెద్ద స్కామ్ అని ఆరోపించారు. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగాయని విమర్శించారు. తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకోవడానికి ప్రత్యేకంగా జీవోలు తెచ్చి... ఆ పని పూర్తికాగానే జీవోలను రద్దు చేశారన్నారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు సైతం వారి చేతుల్లోనే ఉన్నాయని, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గా



టీడీపీ ఎమ్మెల్యే కూన రవికుమార్, జూడో సంఘానికి నారా లోకేశ్ తోడల్లుడు భరత్ గౌరవ అధ్యక్షుడిగా ఉన్నారని విమర్శించారు. రాష్ట్రంలో విలువైన ప్రభుత్వ భూములను ఇష్టారాజ్యంగా దోచిపెడుతున్నారని జగన్ మండిపడ్డారు. అమరావతి రాజధాని నిర్మాణంలో చదరపు అడుగుకు రూ. 20,000 పైనే ఖర్చు చూపిస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా దోపిడీ చేస్తున్నారని, భూసమీకరణ (ల్యాండ్ పూలింగ్)కు ఒప్పుకోని రైతుల భూములను బలవంతంగా లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "వైసీపీ ప్రభుత్వ హయాంలో దాదాపు రూ. 5,000 కోట్ల విలువతో నిర్మితమైన రామాయపట్నం పోర్టును కేవలం రూ. 1,500 కోట్లకే ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం పెద్ద కుంభకోణం కాదా? ఇలాంటి ఆదాయ వనరులను ప్రైవేటుకు ఇస్తే రాష్ట్రానికి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది?" అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అప్పులు చేయడంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తోందని జగన్ ధ్వజమెత్తారు. ఎఫ్ఆర్‌బీఎం చట్టం పరిమితులను సైతం ఉల్లంఘించి గత రెండేళ్లలోనే రూ. 3.6 లక్షల కోట్ల భారీ అప్పులు చేశారని ఆరోపించారు. ఇంత అప్పు తెచ్చినా... ప్రజలకు, రాష్ట్రానికి చేసింది మాత్రం శూన్యమని విమర్శించారు. ఇసుక, మైన్స్, లిక్కర్ ఇలా ప్రతి రంగంలోనూ మాఫియా రాజ్యమేలుతోందని ఆరోపించారు.

# తెరపైకి మళ్లీ డీలిమిటేషన్ బిల్లులు! మారిన రాజకీయ సమీకరణాలు

**సాధారణ మెజారిటీతో రాజ్యాంగ సవరణ బిల్లుల ఆమోదం సాధ్యంకాదు- నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమైన 20 మంది ఎంపీలు- ఎంపిక చేసిన చట్టాలపై డీఎంకే నుంచి అంశాల వారీగా బీజేపీకి మద్దతు!**

ఢిల్లీ : పార్లమెంటు వర్షాకాల సమావేశాలు మళ్లీ రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో సంఖ్యా బలం చాలక ఆమోదానికి నోచుకోని రాజ్యాంగ సవరణ బిల్లులను జులై 20 నుంచి జరిగే వర్షాకాల సమావేశాల్లో గట్టెక్కించేందుకు మోదీ సర్కార్ పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన మహిళా రిజర్వేషన్ల బిల్లులను మళ్లీ తెరపైకి తెచ్చే ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. ఏప్రిల్‌లో ఆమోదం పొందని బిల్లులు మరి ఇప్పుడు ఎలా ఆమోదం పొందుతాయి? మూడు నెలల్లో ఉభయ సభల్లో మారిన పార్టీ బలాబలాలు ఎన్డీయేకు ఏ మేరకు కలిసి వస్తాయి? ఇప్పుడు తెలుసుకుందాం.

### సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయిన బిల్లు

పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జులై 20నుంచి జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఒకే దేశం, ఒకే ఎన్నికల ప్రతిపాదన కింద నియోజకవర్గాల పునర్విభజనకు చట్ట సవరణ బిల్లును ఎన్డీయే సర్కార్ మళ్లీ తెరపైకి తెస్తుందని సమాచారం. మహిళా రిజర్వేషన్లతో ముడిపెట్టి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన కోసం కేంద్రం ఏప్రిల్‌లో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు అధికార కూటమి సంఖ్యా బలం సరిపోక ఆమోదం పొందలేకపోయింది. సాధారణ చట్టాల మాదిరిగా రాజ్యాంగ సవరణ బిల్లులను సాధారణ మెజారిటీతో ఆమోదించడం సాధ్యంకాదు. వీటికి ప్రత్యేక మెజారిటీ అవసరం. అందుకే ప్రతి ఎంపీ, ప్రతి ఖాళీ స్థానం, మారుతున్న ప్రతి రాజకీయ సమీకరణం చాలా కీలకం. రాజ్యాంగ సవరణ బిల్లు పార్లమెంటులోని ఉభయ సభలలోనూ రెండు అడ్డంకులను అధిగమించాలి. బిల్లు ఆమోదానికి సభలోని మొత్తం సభ్యుల సంఖ్యలో సగానికిపైగా మద్దతు ఉండాలి. అలాగే ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యులలో కనీసం మూడింట రెండు వంతుల మంది మద్దతు ఇవ్వాలి. కచ్చితంగా ఇదే విషయంలో ఏప్రిల్ నెలలో బిల్లు ఆమోదింపచేయడంలో ఎన్డీయే సర్కార్ విఫలమైంది.

### బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు

ఏప్రిల్‌లో నియోజకవర్గాల పునర్విభజన, లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల స్థానాల పెంపు తద్వారా మహిళా రిజర్వేషన్ల అమలు కోసం తెచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు అనుకూలంగా 298 ఓట్లు, వ్యతిరేకంగా 230 ఓట్లు వచ్చాయి. అనుకూలంగా ఎక్కువ ఓట్లు వచ్చిన బిల్లు ఆమోదానికి మరో 54 ఓట్లు తక్కువయ్యాయి. మొత్తం 528 మంది ఎంపీలు ఓటింగ్‌లో పాల్గొనగా మూడింట రెండు వంతుల మార్కు 352గా ఉంది. ఫలితంగా ఆ బిల్లును కేంద్రం ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. దేశ రాజకీయాల్లో వచ్చిన అనూహ్య మార్పులతో మూడు నెలల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సమాయాత్తమవుతోందని సమాచారం. గత మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగకపోయినప్పటికీ పార్టీ ఫిరాయింపులు, చీలికలు, మారుతున్న కూటములు, పార్లమెంటులో ఖాళీలతో రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారిపోయింది. ఈ పరిణామాలు ఎన్డీయేను బలోపేతం చేయగా, ప్రతిపక్షాల బలాన్ని క్రమంగా తగ్గించాయి.

### ఎన్డీయేకు కలిసి వచ్చిన తృణమూల్ కాంగ్రెస్‌లో చీలిక

తృణమూల్ కాంగ్రెస్‌లో చీలిక ఎన్డీయేకు కలిసి వచ్చింది. టీఎంసీకి చెందిన 20 మంది అసమ్మతి ఎంపీలు పార్టీ నుంచి విడిపోయి 'నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియా చీజా×లో విలీనమైనట్లు తెలిపారు. చీణాూకు మద్దతు ప్రకటించారు. ఈ సమావేశాలకు ముందే స్పీకర్ అధికారికంగా ఈ విలీనాన్ని గుర్తిస్తే లోక్‌సభలో అధికార కూటమి బలానికి భారీ ఊతం లభిస్తుంది. ఉద్ధవ్ ఠాక్రే శివసేన వర్గానికి చెందిన ఆరుగురు ఎంపీలు ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన ఏకనాథ్ శిందే శివసేనలో చేరారు. ఈ ఎంపీలకు గుర్తింపు లభిస్తే వారు ప్రతిపక్ష బెంచీల నుంచి అధికార కూటమి వైపు మారుతారు. ఇక టీవీకేకు కాంగ్రెస్ మద్దతివ్వడంతో దశాబ్దానికిపైగా కొనసాగిన కాంగ్రెస్- డీఎంకే కూటమి విచ్ఛిన్నమైంది. డీఎంకే అధికారికంగా చీణాలో చేరనప్పటికీ ఇండి కూటమి నుంచి అది నిష్క్రమించడం అంటే ప్రతిపక్షాలు ఇకపై ఆ పార్టీకి చెందిన 22 మంది లోక్‌సభ ఎంపీల మద్దతును పూర్తిగా నమ్ముకునే పరిస్థితిలేదు. కొన్ని ఎంపిక చేసిన చట్టాలపై డీఎంకే నుంచి అంశాల వారీగా మద్దతు పొందాలని బీజేపీ భావిస్తున్నట్లు సమాచారం. ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికలు వివిధ రాష్ట్రాల్లో పార్టీల బలాబలాల్లో వచ్చిన మార్పుల ద్వారా ఎగువ సభలో కూడా ఎన్డీయే తన పట్టును పెంచుకుంది. లోక్‌సభ సీట్లు 543 అయినప్పటికీ ఎంపీల మరణాల వల్ల



3 సీట్లు ఖాళీగా ఉన్నాయి. కాబట్టి సభలో అసలు సంఖ్య తగ్గింది. దీనివల్ల మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడానికి అవసరమైన సంఖ్య కూడా తగ్గుతుంది.

### 22 మంది డీఎంకే ఎంపీలు మద్దతిస్తే 341కి పెరగనున్న బలం

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదానికి ఎంపీల హాజరు కూడా చాలా ముఖ్యం. ఓటింగ్ సమయంలో ఎంపీలు గైర్హాజరైనా, వాకౌట్ చేసినా, సభకు దూరంగా ఉన్నా మెజారిటీ కూడా మారుతుంది. మూడింట రెండు వంతుల పరిమితి అనేది మొత్తం సభ్యుల సంఖ్య ఆధారంగా కాకుండా సభలో ఉండి ఓటు వేసిన సభ్యుల సంఖ్య ఆధారంగా లెక్కిస్తారు. అందుకే రాజ్యాంగ సవరణ ఓటింగ్ సమయంలో ప్రతి ఎంపీ హాజరయ్యేలా చూసేందుకు ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు తమ శక్తినంతా ధారపోస్తాయి. ఏప్రిల్‌తో పోలిస్తే ఎన్డీయే ఇప్పుడు సంఖ్యాపరంగా చాలా మెరుగైన స్థితిలో ఉంది. కానీ ఇప్పటికీ సొంతంగా ప్రత్యేక మెజారిటీ సాధిస్తుందనే గ్యారెంటీ లేదు. ప్రస్తుతం లోక్‌సభలో అధికార కూటమికి దాదాపు 293 మంది ఎంపీల మద్దతు ఉంది. తృణమూల్‌కు చెందిన 20 మంది అసమ్మతి ఎంపీలు, యూబీటీ శివసేనకి చెందిన ఆరుగురు ఎంపీలు తోడైతే ఆ సంఖ్య 319కి చేరుతుంది. ఒకవేళ 22 మంది డీఎంకే ఎంపీలు అంశాల వారీగా మద్దతిస్తే ఎన్డీయే బలం దాదాపు 341కి పెరుగుతుంది. అయినప్పటికీ సభలో పూర్తి సంఖ్యలో ఎంపీలు హాజరైతే ఓటింగ్‌లో మూడింట రెండొంతుల మార్కు అందుకోవడానికి కేంద్రానికి ఇంకా కొంత సంఖ్యాబలం తగ్గుతుంది. కాబట్టి రాజ్యాంగ సవరణల బిల్లులను ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించుకుంటే ప్రాంతీయ పార్టీల మద్దతు, వ్యూహాత్మకంగా ఎంపీల గైర్హాజరీ, ప్రతిపక్షాల హాజరు తగ్గడం వంటి అంశాలపైనే బీజేపీ ఆధారపడే అవకాశం ఉంది.

# సంపాదకీయం

## సమానత్వమే జగన్నాథుని మంత్రం

శ్రీ జగన్నాథుడి ప్రార్థనలు, కీర్తనలు చిన్ననాటి నుంచి నా జ్ఞాపకాల్లో పదిలమై ఉన్నాయి. పాఠశాలలో, కళాశాలలో చదువుకొనేటప్పుడు మహాప్రభు జగన్నాథుని భజన గీతాలు పాడటం నాకు చాలా ఆనందాన్నిచ్చేది. మహాప్రభుకి చాలా సన్నిహితంగా ఉన్న అనుభూతి కలిగేది. నేనీ మధ్య భజనలు పాడటం లేదు కానీ, ప్రతి రోజూ ఆ మహాప్రభుని స్మరిస్తాను. భజనలోని ఓ నాలుగు పదాలైనా పలకని రోజుండదు. నిజానికి మహాప్రభు నాకు దగ్గరగా ఉన్నట్టు భావిస్తుంటాను. కష్ట సమయాల్లో ఆయన నాకు అండగా ఉన్నారు. ఈనాటికీ భక్త కవి మధుసూదనరావు రచించిన పాటను పాడుతూనే ఉంటాను. “అంతటా ఉండే ఓ మహాప్రభూ... నువ్వు రాత్రింబగళ్లు నా తోడే ఉన్నావు... ఈ జ్ఞాపకంతో నిన్ను ఎల్లప్పుడూ పూజిస్తాను... నా పూర్ణ హృదయంతో...” అని ఆ పాటకి అర్థం. లౌకిక విషయాలు అర్థం చేసుకొనే వయసు వచ్చేనాటికి మహాప్రభు జగన్నాథుని గొప్పదనాన్ని అర్థం చేసుకోవడం ప్రారంభించాను. మహాప్రభు జగన్నాథుని గురించి ఇంట్లో తరచూ మాట్లాడుకొనేవారు. మా గ్రామంలోనూ ఇలాంటి చర్చలే ఎక్కువగా జరుగుతుండేవి. నేను గ్రామ పాఠశాలలో చదువుతున్నప్పుడు భక్త సాల్బేగ్ రచించిన ‘ఆహే నీల శైల’ అనే ప్రార్థనను క్రమం తప్పకుండా పఠించేవారు. మహాప్రభు జగన్నాథుని గురించి మా టీచర్ అనేక విషయాలు చెబుతూ ఉండేవారు. “పూరీలో పెద్ద ఆలయం ఉంది. అంతటి గొప్ప ఆలయం మరొకటి లేదు! ఆ ఆలయంలో తన చెల్లెలు సుభద్ర, సోదరుడు బలభద్రునితో కలసి మహాప్రభు పూజలందుకుంటారు. మహాప్రభు జగన్నాథుడు నల్లని రంగులో, గుండ్రని కళ్లతో ఉంటారు. సుభద్ర పసుపు రంగులో, బలభద్రుడు వెన్నెల్లో వికసించిన పుష్పంలా శ్వేతవర్ణంలో ఉంటారు. ఒక్కసారి ఆ మూర్తులను చూస్తే.. ఎప్పటికీ మరచిపోం” అని చెప్పేవారు. జగన్నాథుడే మహాప్రభువనీ, ఆయన ప్రసాదమే మహా ప్రసాదమని కూడా మా టీచర్ చెప్పేవారు. ఆయన ఆలయమే ‘బడ దేవుళ’ లేదా పెద్ద ఆలయం. ఆయన మార్గమే బడ దాండ. అంటే ఉత్కృష్ట మార్గం. ఆయన సముద్రమే మహోదధి లేదా గొప్ప మహాసముద్రం. మయూర్భంజ్ జిల్లాలోని మా ఊరు ఉపర్‌బేడా నుంచి పురుషోత్తమ క్షేత్రం- పూరీ చాలా దూరంలో ఉంటుంది. మరి పూరీని సందర్శించే అవకాశం నాకెలా వస్తుంది? నేను పెద్దయ్యాక, భువనేశ్వర్‌కి వెళ్లాను. అక్కడ బాలికల ఉన్నత పాఠశాల యూనిట్2లో చేరాను. అక్కడే వసతిగృహంలో ఉండేదాన్ని. అక్కడ ఉన్నప్పుడే పూరీ, భువనేశ్వర్, కోణార్క్ సందర్శించే అవకాశం నాకు లభించింది. మొదటిసారి మహాప్రభును దర్శించుకున్న జ్ఞాపకం ఇప్పటికీ నా మదిలో స్పష్టంగా ఉంది. ఎంత అద్భుతమైన ఆలయం! ఎంత తేజోవంతమైన దేవతా మూర్తులు! వాటిని మరచిపోగలమా? ఎవరైనా మహాప్రభు జగన్నాథుని రథయాత్రను మరచిపోగలరా? శ్రీ క్షేత్రలో ఏడాదిలోని పన్నెండు నెలల్లో పదమూడు ఉత్సవాలు జరుగుతాయి. కానీ రథయాత్ర వైభవం మాత్రం అద్వితీయం. మహాప్రభు దర్శనం కోసం ఏడాది పొడవునా భక్తులు ఆలయాన్ని సందర్శిస్తారు. కానీ ఏడాదికోసారి మహాప్రభువే ఆలయాన్ని వదలి విశాల పథంలో గుండిచా ఆలయానికి చేరుకొని భక్తులకు దర్శనమిస్తారు. మూడు అద్భుతమైన రథాలపై.. చక్రరాజ సుదర్శనునితో పాటు.. ముగ్గురు దేవతామూర్తులు గుండిచా ఆలయానికి చేరుకుంటారు. అక్కడే ఏడు రోజులు ఉండి, ఆ తర్వాత తిరుగు ప్రయాణమవుతారు. అత్యంత వైభవోపేతమైన ఈ మహాప్రభు ఉత్సవానికి సాటి లేదు. చిన్నతనం నుంచి మహాప్రభు జగన్నాథుని భక్తురాలిని. నేను అత్యంత భక్తిభావంతో కొలిచే దైవం ఆయన. నా జీవితంలో ఒడిదొడుకులను నిర్ణయించేది ఆయనే. నా సుఖదుఃఖాలకు ఆయనే మూలం. నా జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాను. ఆ సమస్యలన్నింటి నుంచి మహాప్రభు నన్ను బయటకు తీసుకొచ్చారు. ఎంతైనా నేను ఆయన బిడ్డనే కదా. భారత రాష్ట్రపతి పదవికి నన్ను అభ్యర్థిగా ప్రకటించినప్పుడు.. నేను భక్తిపూర్వకంగా మహాప్రభుని తలచుకున్నాను. ‘నన్ను ఇంత పెద్ద స్థాయికి తీసుకెళుతున్నావు. నన్ను ముందుకు నడిపించు. ఎప్పుడూ నాతోనే ఉండు’ అని ప్రార్థించాను. ఆయన నా మొర ఆలకించారు. నా ప్రార్థనకు ఆయన ఎప్పుడూ స్పందిస్తారు. నేను రాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తరుణంలో.. రథయాత్ర ఉత్సవం జరిగింది. నేను అప్పుడు ఢిల్లీలోనే ఉండాల్సి వచ్చింది. పూరీ వెళ్లడం సాధ్యం కాలేదు. రథయాత్ర రోజు ఉదయమే నేను ఢిల్లీలోని హౌజ్‌ఖాస్‌లో ఉన్న శ్రీ జగన్నాథుని ఆలయానికి వెళ్లాను. మహాప్రభు దర్శనం చేసుకున్నాను. నా హృదయం ఆనందంతో ఉప్పొంగిపోయింది. ఆయన నాపై తన ఆశీస్సులను కురిపించారు. పూర్తి విశ్వాసంతో నేను నామినేషన్ దాఖలు చేశాను. అత్యంత ఉత్సాహంతో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాను. 2022 జూలై 25న రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేయడానికి పార్లమెంట్ సెంట్రల్ హాలుకి వెళుతూ... దారిలో నేను మహాప్రభు జగన్నాథుని స్మరిస్తూనే ఉన్నాను. ఆయన ఆశీస్సులతో, కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రాష్ట్రపతిగా నేను మొదటిసారి ప్రసంగించినప్పుడు ఆయన నాతోనే ఉన్నట్టు అనిపించింది. అయినప్పటికీ.. మహాప్రభు దర్శనం కోసం నా హృదయం పరితపించింది. రోజులు గడచిపోతున్నాయి కానీ పూరీ వెళ్లడం సాధ్యం కాలేదు. ఆయన అనుమతిస్తేనే తప్ప ఎవరికైనా ఆయన దర్శనం ఎలా లభిస్తుందని నాకు అనిపించింది. ‘మహాప్రభూ! నేనేదైనా తప్పు చేసి ఉంటే నన్ను క్షమించండి. దయచేసి నన్ను పూరీకి పిలిచి.. మీ దర్శన భాగ్యం ఇవ్వండి’ అని మౌనంగా ప్రార్థించాను. భావాలకు లేదా భావోద్వేగాలకు కూడా ఆయనే మహాప్రభు. నా ఆలోచనలను ఆయన ఎలా అర్థం చేసుకోకుండా ఉంటారు? అనతి కాలంలోనే పూరీ పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఆ రోజు 2022 నవంబర్ 10. పూరీకి చేరుకున్న తర్వాత

# ఇరాన్ యుద్ధం... చైనాకు లాభం!



ఒక యుద్ధం జరిగితే అందులో తలపడే ఏదో ఒక పక్షం విజేతగానో... పరాజితగానో నిలుస్తుంది. తాజా పశ్చిమాసియా యుద్ధంలో మాత్రం ఎక్కడో దూరాన ఉన్న చైనా విజేతగా అవతరించింది. పోరులో భాగస్వాములైన అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌లు మాత్రం నష్టపోయాయి. ఈ యుద్ధం వల్ల ప్రపంచం మొత్తం తీవ్రంగా ఇబ్బందులు పడితే, బీజింగ్ మాత్రం బాగా లబ్ధి పొందింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్‌లు తనపై దాడులు మొదలుపెట్టగానే హార్మూజ్ జలసంధిని ఇరాన్ దాదాపుగా మూసేసింది. ప్రపంచ చమురు, గ్యాస్ ఎక్కువగా ఈ మార్గం గుండానే పయనిస్తుంది. హార్మూజ్ స్తంభించడం వల్ల అంతర్జాతీయంగా ఇంధన ధరలకు రెక్కలొచ్చాయి. ఆసియాలో పరిస్థితి మరీ ఇబ్బందికరంగా మారింది. ఈ జలసంధి గుండా పయనించే 80శాతం చమురు, 90శాతం ఎల్ఎన్‌జీ ఆసియా మార్కెట్లకే చేరుతుంది. ఆ మార్గంలో రవాణా అయ్యే కీలక సరకుల్లోనూ ఆసియా ఖండానికి గణనీయ వాటా ఉంది. ఈ నేపథ్యంలో ఆసియాలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన చైనా, భారత్, జపాన్, దక్షిణ కొరియాలతో పాటు కొన్ని వర్ధమాన మార్కెట్ల తీరును నిపుణులు విశ్లేషించారు. యుద్ధం కారణంగా తలెత్తిన ఆర్థిక, రాజకీయ సమస్యలు ఆయా దేశాల్లోని తయారీ, ఇంధనం, సాగు సహా కీలక రంగాలపై ఎలా ప్రభావం చూపాయన్నది పరిశీలించారు. ఈ సంక్షోభంలో చైనా అతిపెద్ద లబ్ధిదారుగా అవతరించిందని ఈ సందర్భంగా వెల్లడైంది. యుద్ధం వల్ల తలెత్తిన విపరిణామాలను చైనా విజయవంతంగా అధిగమించడమే కాకుండా... దాని కారణంగా ఉత్పన్నమైన ఆర్థిక, భౌగోళిక రాజకీయ పరిస్థితుల నుంచీ లబ్ధి పొందినట్లు అర్థమవుతోంది.

### భారీగా ఇం‘ధనం’

చమురు నిల్వలను, పునరుత్పాదక విద్యుత్తును పెంచుకోవడం వల్ల ఇతర దేశాలతో పోలిస్తే చైనాపై ఇంధన పిడుగు పెద్దగా పడలేదు. బీజింగ్ దీర్ఘకాలంగా వ్యూహాత్మక నిల్వలను నిర్వహిస్తోంది. చౌక ధరలను ఆసరాగా చేసుకుని నిరుడు చమురు నిల్వలను భారీగా పెంచుకుంది. కొన్నేళ్లుగా భారీ డిస్కౌంట్లపై ఇరాన్ నుంచి ఆయిల్‌ను కొనుగోలు చేస్తోంది. దీనివల్ల చైనా చమురుశుద్ధి కర్మాగారాలకు ఏటా 400 కోట్ల డాలర్లు ఆదా అయినట్లు అంచనా. అదనంగా సమీకరించిన ఆయిల్‌లో 80శాతానికి పైగా నిల్వ కేంద్రాలకు తరలివెళ్లింది. ఈ ఏడాది జనవరి నాటికి 104 రోజులకు సరిపడా చమురు నిల్వలను చైనా కలిగి ఉంది. డ్రాగన్ దేశం కొన్నేళ్లుగా పునరుత్పాదక ఇంధన మౌలికవసతులను పెంచుకుంటోంది. నిరుడు 315 గిగావాట్ల మేర కొత్తగా సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యాన్ని సాధించింది. ప్రపంచవ్యాప్తంగా కొత్తగా వచ్చిన సౌరవిద్యుత్ స్థాపక సామర్థ్యంలో ఇది సగానికంటే ఎక్కువ. అంతకు ముందు సంవత్సరంలో 277 గిగావాట్లను చైనా కొత్తగా అందుబాటులోకి తెచ్చింది. 2030 నాటికి తన ఇంధన అవసరాల్లో దాదాపు సగం మేర శిలాజేతర వనరుల ద్వారా తీర్చుకోవాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అందులో పవన, సౌర విద్యుత్ వాటా 30శాతంగా ఉండాలని నిర్దేశించుకుంది. ప్రస్తుతం చైనా ఇంధన అవసరాల్లో 50శాతానికి పైగా బొగ్గు ద్వారానే నెరవేరుతున్నాయి. అయితే పునరుత్పాదకాల వాటా గణనీయంగా పెరుగుతోంది. 1.4 టెరావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని ఇప్పటికే సాధించడం, దాదాపు 110 రోజులకు సరిపడా ముడిచమురు నిల్వలు ఉండటం వల్ల యుద్ధ సంక్షోభంతో తలెత్తిన ఇంధన షాక్‌ను మరే ఇతర దేశం కన్నా మెరుగ్గా చైనా ఎదుర్కోగలిగింది. పశ్చిమాసియా సంక్షోభం నేపథ్యంలో తన శుద్ధ ఇంధన పరికరాల ఉత్పత్తిని చైనా వేగవంతం చేసింది. ప్రపంచ సౌర, పవన విద్యుదుత్పత్తి యంత్రాలు, బ్యాటరీల తయారీ సామర్థ్యంలో చైనా వాటా 80శాతం. ఇటీవలి కాలంలో తన ఉత్పత్తిలో ఎక్కువ భాగాన్ని చౌకగా ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోంది. దీంతో పశ్చిమ దేశాల నేతలు స్థానిక పరిశ్రమల గురించి ఆందోళన చెందుతున్నారు. గతేడాది మేతో పోలిస్తే ఈ సంవత్సరం అదే నెలలో చైనా విద్యుత్ వాహనాల ఎగుమతులు 110శాతానికి పైగా పెరిగాయి. ఏప్రిల్‌లో సౌర విద్యుదుత్పత్తి పరికరాల ఎగుమతిలో 60శాతం మేర వృద్ధి నమోదైంది. పశ్చిమాసియా సమస్యకు పరిష్కారాన్ని కనుగొనే విషయంలో తాను, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఏకతాటిపై ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే, ప్రపంచాన్ని అస్థిరపరిచే శక్తిగా అమెరికాపై ముద్రవేయడానికి చైనా ఈ సంక్షోభాన్ని ఉపయోగించుకున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. పశ్చిమాసియాలో అమెరికా రేపిన చిచ్చు వల్ల ప్రపంచం మొత్తం మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందన్న భావనను కలిగించడానికి బీజింగ్ ప్రయత్నించినట్లు పేర్కొంటున్నారు. అదే సమయంలో తనను తాను బాధ్యతాయుత శక్తిగా ప్రచారం చేసుకోవడానికి ఈ యుద్ధం చైనాకు వీలు కల్పించిందని స్పష్టం చేస్తున్నారు.

### కీలక సమాచార సేకరణ

పశ్చిమాసియా పోరులో అమెరికా తన సైనిక, ఆర్థిక, వ్యూహాత్మక సంపదను వెచ్చించాల్సి వచ్చింది. దాంతో ఆసియాలో తన ప్రాభవాన్ని బలంగా చాటే సామర్థ్యం అగ్రరాజ్యానికి ఒకింత తగ్గింది. అదే సమయంలో స్వీయ వనరులను చైనా బాగా కాపాడుకోగలిగింది. ప్రపంచ సాంకేతిక నాయకత్వం విషయంలో పెరుగుతున్న పోటీపై దృష్టి సారించింది. దీనికితోడు పశ్చిమాసియా పోరు వల్ల అమెరికా ఆయుధ నిల్వలు తరిగిపోయాయి. అగ్రరాజ్యం తన రేర్ ఎర్త్ మూలకాల అవసరాల్లో 70శాతానికి పైగా చైనాపైనే ఆధారపడుతోంది. ఆయుధ పరిశ్రమల్లో వాడే ఈ కీలక మూలకాల ఎగుమతులపై గట్టి నియంత్రణలు విధించడం ద్వారా అమెరికాను దారిలోకి తెచ్చుకోవడానికి డ్రాగన్ ప్రయత్నిస్తోంది. పశ్చిమాసియా యుద్ధాన్ని చాలా నిశితంగా పరిశీలించడం ద్వారా అమెరికా సైనిక వ్యూహాలు, డ్రోన్ల మోహరింపు, ఎలక్ట్రానిక్ యుద్ధరీతులపై కీలక సమాచారాన్ని చైనా సైన్యం సేకరించగలిగింది. దీనివల్ల భవిష్యత్తులో అమెరికా నేతృత్వంలో మలక్కా జలసంధి దిగ్బంధానికి ప్రయత్నాలు జరిగినా, తైవాన్‌పై ఘర్షణలు చోటుచేసుకున్నా సన్నద్ధం కావడానికి బీజింగ్‌కు అవకాశం ఏర్పడింది.

# ఇండోనేషియా.. భారతానికి నేర్పే సహజీవన పాఠం!



ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం జనాభా ఉన్న దేశం ఏది? ఈ ప్రశ్నకు చాలామంది సౌదీ అరేబియా లేదా పాకిస్తాన్ అని అనుకుంటారు. కానీ ఇండోనేషియా సరైన సమాధానం. అయితే ఈ దేశాన్ని ప్రత్యేకంగా నిలబెట్టేది కేవలం ఆ గణాంకం కాదు. వేల ఏళ్ల క్రితం భారతదేశంతో ఏర్పడిన నాగరికతా బంధాన్ని, హిందూ బౌద్ధ వారసత్వాన్ని నేటికీ గౌరవంగా కాపాడుకుంటూ, ఆధునిక అభివృద్ధితో సమన్వయం చేసుకుంటున్న తీరు ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. నిజానికి మతపరమైన మెజారిటీ ఒక దేశ చరిత్రను నిర్ణయించదు.. ఆ దేశం తన గతాన్ని ఎలా గౌరవిస్తుందన్నదే దాని నాగరికతకు అసలైన కొలమానం. సుమారు 28 కోట్ల జనాభా కలిగిన ఈ దేశంలో దాదాపు 87 శాతం మంది ముస్లింలు.. అయినప్పటికీ, వేల ఏళ్ల క్రితం భారతదేశం నుంచి వెళ్లిన హిందూబౌద్ధ నాగరికత ఆనవాళ్లను నేటికీ గౌరవంగా కాపాడుకుంటూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోందిఆ దేశం.

### వేల ఏళ్లుగా కొనసాగుతున్న నాగరికత..

భారత్‌ఇండోనేషియా సంబంధాలు కేవలం దౌత్య, వాణిజ్య సంబంధాలు మాత్రమే కావు.. అవి సముద్ర మార్గాల ద్వారా వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న నాగరికతల అనుబంధం. ప్రాచీన భారతదేశంలోని చోళులు, పల్లవులు, శ్రీవిజయ, మజపహిత్ రాజ్యాల మధ్య ఏర్పడిన సాంస్కృతిక, ఆర్థిక, సముద్ర వాణిజ్య సంబంధాలు నేటి ద్వైపాక్షిక సంబంధాలకు బలమైన పునాది వేశాయి. భారతీయ వ్యాపారులు, పండితులు, కళాకారులు, ఆధ్యాత్మిక గురువులు ఇండోనేషి యాలో హిందూ, బౌద్ధ సంప్రదాయాలను విస్తరించగా, అక్కడి ప్రజలు వాటిని తమ స్థానిక సంస్కృతితో కలిపి ప్రత్యేకమైన వారసత్వంగా మలచుకున్నారు. ఇండోనేషియా జాతీయ చిహ్నమైన గరుడ, జాతీయ నినాదమైన భిన్నేక తుంగ్గల్ ఇకా (భిన్నత్వంలో ఏకత్వం), అనేక నగరాల్లో కనిపించే రామాయణ మహాభారత శిల్పాలు, దేవాలయాలు, సాంస్కృతిక ఉత్సవాలు భారతీయ నాగరికత ప్రభావాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. ప్రపంచ ప్రసిద్ధ బోరోబుదూర్ బౌద్ధ కట్టడం, ప్రంబనన్ హిందూ దేవాలయ సముదాయం, అలాగే బాలి ద్వీపంలోని వేలాది దేవాలయాలు ఈ చారిత్రక వారసత్వానికి నిలువెత్తు సాక్ష్యాలు.

### భారత్ నేర్చుకోవాల్సిన నాగరికత పాఠం..

ఇటీవల కాలంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇండోనేషియా పర్యటన సందర్భంగా ఆ దేశ నాయకత్వం భారత దేశంతో తమ చారిత్రక, సాంస్కృతిక అనుబంధాన్ని ప్రస్తావించడం ఈ సంబంధాల లోతును మరోసారి గుర్తు చేసింది. రెండు దేశాల మధ్య రక్షణ సహకారం కూడా వేగంగా విస్తరిస్తోంది. సముద్ర భద్రత, ఇండోపసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక భాగస్వామ్యం, అలాగే బ్రహ్మోస్ వంటి ఆధునిక రక్షణ సాంకేతికతపై చర్చలు ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, పునరుత్పాదక ఇంధన రంగాల్లోనూ రెండు దేశాలు భాగస్వామ్యాన్ని విస్తరిస్తున్నాయి. అయితే ఇండోనేషియా గురించి భారతదేశం నేర్చుకోవాల్సిన అంశం కేవలం దౌత్యం కాదు.. ఆ దేశ సామాజిక జీవన విధానం. అక్కడ సుమారు 47 లక్షల మంది హిందువులు నివసిస్తున్నారు. మొత్తం జనాభాలో వారి శాతం 1.7 మాత్రమే అయినా, ముఖ్యంగా బాలి ద్వీపంలో హిందూ సంస్కృతి ప్రజల దైనందిన జీవితంలో అంతర్భాగంగా ఉంది. అక్కడ హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, ఇతర మతాల ప్రజలు పరస్పర గౌరవంతో జీవించడం ప్రపంచానికి ఆదర్శంగా నిలుస్తోంది.

### అతిపెద్ద ముస్లిం దేశం అయినప్పటికీ..

ఇండోనేషియా ముస్లిం దేశంగా మారిన తర్వాత కూడా తన ప్రాచీన హిందూ - బౌద్ధ వారసత్వాన్ని చెరిపివేయలేదు. దానిని జాతీయ వారసత్వంగా స్వీకరించింది. దేవాలయాలను కేవలం మతపరమైన కట్టడాలుగా కాకుండా, చరిత్ర, సంస్కృతి, పర్యాటక సంపదగా అభివృద్ధి చేసింది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే కోట్లాది పర్యాటకులను ఆకర్షిస్తూ ఆ వారసత్వాన్ని ఆర్థికాభివృద్ధికి కూడా అనుసంధానించింది. గతాన్ని కాపాడుకుంటూనే వర్తమానాన్ని నిర్మించుకోవడం ఎలా అనేది ఇండోనేషియా చూపించింది. భారతదేశం కూడా అనేక మతాలు, భాషలు, సంస్కృతులు, సంప్రదాయాల సమ్మేళనం. మన రాజ్యాంగం కూడా వైవిధ్యంలో ఏకత్వాన్నే ప్రామాణిక విలువగా ప్రకటించింది. అయితే ఇటీవలి కాలంలో మత, సామాజిక విభజనలపై చర్చలు ఎక్కువవుతున్న సందర్భంలో ఇండోనేషియా అనుభవం మనకు ఒక విలువైన సందేశాన్ని అందిస్తుంది. ఒక మతానికి చెందిన వారసత్వాన్ని గౌరవించడం అంటే మరో మతాన్ని తక్కువ చేయడం కాదని, చరిత్రను పరిరక్షించడం జాతీయ ఐక్యతను బలోపేతం చేస్తుందని ఆ దేశం నిరూపించింది.

### ఈ రెండు దేశాలు కలిసి పనిచేస్తే..

భారత్‌ఇండోనేషియా సంబంధాలు రాబోయే కాలంలో మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయి.. ఇండోపసిఫిక్ వ్యూహం, సముద్ర భద్రత, రక్షణ, వాణిజ్యం, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, విద్య, సంస్కృతి వంటి రంగాల్లో రెండు దేశాలు కలిసి పనిచేస్తే ఆసియా ప్రాంత స్థిరత్వానికి కూడా దోహదప డుతుంది. అదే సమయంలో ప్రజల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని మరింత బలోపేతం చేయడం కూడా అవసరం. ఇండోనేషియా మనకు గుర్తు చేసే గొప్ప పాఠం ఏమిటంటే ఒక దేశ బలం కేవలం సైనిక శక్తిలో కాదు.. తన చరిత్రను గౌరవించడంలో, భిన్న సంస్కృతులను ఆప్యాయంగా ఆలింగనం చేసుకోవడంలో, ప్రజల మధ్య ప్రేమ, పరస్పర గౌరవం, సౌభ్రాతృత్వాన్ని నిలబెట్టడంలో ఉంది. భారత్, ఇండోనేషియా దేశాల మధ్య వేల సంవత్సరాల నాగరికతా బంధం భవిష్యత్తులో మరింత బలపడాలని, ఈ స్నేహం ఆసియా శాంతి, సహకారం, అభివృద్ధికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షిద్దాం.

# పాలనా విధానమే ఎండిపోతున్నది!

తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు ‘వాటర్ సెక్యూరిటీ ఎమర్జెన్సీ’ ప్రకటించాల్సిన సమయం ఆసన్నమైంది. చరిత్రలో కొన్ని సందర్భాలు వస్తాయి. ఆ సమయంలో ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ఒక తరం భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఈ రోజు ఈ రెండు రాష్ట్రాలు అలాంటి కీలక మలుపు వద్ద నిల్చున్నాయి. ఆకాశంలో మేఘాలు కనిపించడం లేదు. పొలాల్లో పచ్చదనం లేదు. చెరువుల్లో నీరు లేదు. రైతు కండ్లల్లో ఆశ కనిపించడం లేదు. రాజకీయాల్లో కూడా ఎలాంటి మార్పు లేదు. ఆరోపణలు, ప్రత్యారోపణలు, ఎన్నికల లెక్కలు, అధికార పోరాటాలే ప్రధాన చర్చలుగా కొనసాగుతున్నాయి. కానీ రైతు అడుగుతున్న ప్రశ్న ఒక్కటే. ‘వర్షం పడకపోతే నేను బతకడం ఎలా?’ ఈ ప్రశ్నకు ఇప్పటివరకు ఏ పాలకుల నుంచీ స్పష్టమైన సమాధానం కనిపించడం లేదు. ఇది కేవలం కరువు కాదుడ నాగరికతకు వస్తున్న హెచ్చరిక.తెలంగాణలో రైతులు విత్తనాల సంచులు తెరిచి ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. వేలాది ఎకరాల్లో సాగు ప్రారంభం కాలేదు. గ్రామాల్లో ఆందోళనలు పెరుగుతున్నాయి. అటు హైదరాబాద్‌లో పరిస్థితి కూడా భిన్నంగా లేదు. భూగర్భజలాలు వేగంగా పడిపోతున్నాయి. వేలాది కుటుంబాలు ట్యాంకర్లపై ఆధారపడు తున్నాయి. ఒకప్పుడు నగరానికి నీటిని సరఫరా చేసిన చెరువులు, వాగులు ఇప్పుడు నగర విస్తరణకు బలైపోయాయి. మనం ఇప్పుడు ఒక ప్రశ్న వేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. నీళ్లు అందించే నగరం.. నీళ్లు కొనుక్కునే నగరంగా ఎలా మారింది? ప్రకృతి మనపై కోపంగా లేదు.. మనమే ప్రకృతిని మరచిపోయాం. ఈ సంక్షోభానికి కారణం ఒక్క వర్షాభావం కాదు. ఐదు దశాబ్దాలుగా వర్షపు నీటిని భూమిలో నిల్వ చేయకుండా, భూగర్భజలాలను మాత్రం విచ్చలవిడిగా వినియోగించాం. చెరువులను పూడ్చేశాం. వాగులను ఆక్రమించాం. అడవులను నరికేశాం. నీటి అవసరం ఎక్కువగా ఉండే పంటలను విస్తరించాం. ఒకప్పుడు ప్రతీ గ్రామంలో కనిపించే చిన్న కుంటలు, మట్టి గుం తలు, వర్షపు ప్రవాహ మార్గాలు, సహజ జలమార్గాలు నేడు కనుమరుగైపోయాయి. ప్రకృతి మా త్రం ఈ లెక్కలను ఎప్పుడూ మర్చిపోదు. ఇప్పు డు అదే లెక్కను మన ముందు ఉంచుతున్నది. ఇది వర్షాభావం కాదు..‘వాటర్ గవర్నెన్స్’ వైఫల్యం. ఇజ్రాయెల్‌లో మనకంటే చాలా తక్కువ వర్షం పడుతుంది. అయినా అక్కడ ప్రతి నీటిబొట్టునూ రెండుసార్లు ఉపయోగిస్తారు. సింగపూర్‌లో సహజ నీటి వనరులు చాలా పరిమితంగా ఉన్నాయి. అయినా ప్రపంచంలో అత్యంత సమర్థవంతమైన నీటి నిర్వహణ వ్యవస్థను నిర్మించింది. ఆస్ట్రేలియా ఎన్నో కరువులను ఎదుర్కొన్నది. అయినా వాటిని శాస్త్రీయ ప్రణాళికలతో అధిగమించింది. ఈ దేశాలు నీటిని రాజకీయ అంశంగా కాకుండా జాతీయ భద్రతా అంశంగా చూశాయి. రైతు కోసం కొత్త వ్యవసాయ విధానం అవసరం. ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో రైతులకు చెప్పే సలహా ఒక్కటే-‘కొన్నిరోజులు ఆగండిడ వర్షం వస్తుంది’ అని. ఇది సలహా కాదు. నిర్లక్ష్యం. వర్షం ఆలస్యమైతే ఏ పంట వేయాలి? ఎంత విస్తీర్ణంలో వేయాలి? ఎంత నీరు అవసరం? ప్రత్యామ్నాయ విత్తనాలు ఎక్కడ దొరుకుతాయి? నష్టాన్ని ఎలా తగ్గించుకోవాలి? ఈ సమాచారం ప్రతి రైతు మొబైల్‌కూ చేరాలి. మండలానికొక వాతావరణ, వ్యవసాయ కమాండ్ సెంటర్ ఏర్పాటు చేయాలి. హైదరాబాద్‌కు ట్యాంకర్లు కాదుడ కొత్త నీటి సంస్కృతి కావాలి. ట్యాంకర్ అనేది శాశ్వత పరిష్కారం కాదు. ప్రతి భవనంలో పనిచేసే రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థ ఉండాలి. శుద్ధి చేసిన మురుగునీటిని పరిశ్రమలు, ఉద్యానవనాలు తప్పనిసరిగా వినియోగించాలి. చెరువులను పునరుద్ధరించాలి. భూగర్భ జలాల వినియోగాన్ని డిజిటల్ పద్ధతిలో పర్యవేక్షించాలి. ‘వాటర్ సెక్యూరిటీ ఎమర్జెన్సీ’ ప్రకటించాలి. ప్రతి వారం నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థాయిపై ప్రజలకు అధికారిక సమాచారం ఇవ్వాలి. ప్రతి జిల్లాకు ప్రత్యేక కరువు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి. తక్కువ నీటితో సాగయ్యే చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు, పశుగ్రాస పంటలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలి. ప్రతి గ్రామానికి వాటర్ బడ్జెట్ రూపొందించాలి. గ్రామానికి ఎంత వర్షం పడుతుంది? ఎంత నీరు నిల్వ చేయవచ్చు? ఎంత వినియోగించాలి? అనే లెక్కలు ప్రజల ముందు ఉంచాలి. ఫామ్ పాండ్లు, రీఛార్జ్ పిట్స్, చెక్‌డ్యామ్‌లు, పర్క్యులేషన్ ట్యాంకులు, కాంటూర్ ట్రెంచ్‌లు వంటి నిర్మాణాలను పెద్ద ఎత్తున చేపట్టాలి. భూగర్భ జలాల వినియోగంపై కఠిన చట్టాలు తీసుకురావాలి. ప్రతి నగరంలో శుద్ధిచేసిన మురుగునీటి పునర్వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. ప్రతి ప్రభుత్వ భవనంలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థ సమర్థంగా పనిచేస్తున్నదో లేదో క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. చెరువులు, వాగుల ఆక్రమణలను అత్యంత తీవ్రమైన పర్యావరణ నేరంగా పరిగణించాలి. ముఖ్యమంత్రి అధ్యక్షతన క్లయిమేట్ వాటర్ సెక్యూరిటీ కౌన్సిల్ ఏర్పాటు చేసి, నీటి నిర్వహణను అన్ని శాఖల సమన్వయంతో అమలు చేయాలి.

## డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా ఎం. చాంద్ బాషా ఎంపిక



రొద్దం : రొద్దం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. చాంద్ బాషా డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు ఇటీవల విడుదలైన ఎంపికల జాబితాలో ఆయనకు చోటు దక్కింది. పుట్టపర్తి మండలం నిడిమామిడి గ్రామానికి చెందిన చాంద్ బాషా విద్యారంగంలో కృషి చేస్తూ ఈ విజయాన్ని సాధించారు. ఆయన డిగ్రీ కళాశాల అధ్యాపకుడిగా ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, సహచర అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యార్థులకు ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## అంధ విద్యార్థులు నడుమ ఉషశ్రీ జన్మదిన వేడుకలు

### ఈ విద్యార్థులకు ఎప్పుడు తోడుగా ఉంటా జడ్పీటీసీ డీసీ అశోక్



సోమందేపల్లి : మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలు గురువారం జరిగాయి, ఈ వేడుకలను సోమందేపల్లి మండల జడ్పీటీసీ డీసీ అశోక్ వైసీపీ శ్రేణులతో కలిసి సేవమందిర్ లోని ప్రభుత్వ అంధుల పాఠశాలలో విద్యార్థుల నడుమ జన్మదిన వేడుకలు జరిపారు ముందుగా విద్యార్థుల భోజన శాలలో వారికీ జడ్పీటీసీ డీసీ అశోక్ డీసీ మారుతీ వైసీపీ శ్రేణులు పండ్లు అందించారు,అనంతరం 70 మంది విద్యార్థులకి నూతన రగ్గులు, టవల్స్ అందించి మీకు ఓ అన్నగా నేను మా మిత్రులు తోడుగా మీకు అండగా ఉంటాం, మీకు ఏమి కావాలన్న మీ అన్న ని అడగండి అన్నారు డీసీ అశోక్, ఇందులో భాగంగా నేడు జన్మదినం జరుపుకుంటున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ కు విద్యార్థులు కారతాల ద్వానాలతో హ్యాపీ బర్త్డే ఉషశ్రీ మేడం అంటూ శుభాకాంక్షలు తెలిపారు, మానవత్వం : ఈ సందర్భంగా అంధ విద్యార్థులతో డీసీ అశోక్,వైసీపీ యువ నాయకులు ఆప్యాయత, అన్యోన్యంగా పలకరించి, వారి గురించి, వారి భవిష్యత్తు లక్ష్యం ఏంటి, ఏమి చదవాలి అనుకుంటున్నారు అంటూ ప్రేమగా పాలకరించారు,అంధ విద్యార్థులను చూసి వైసీపీ శ్రేణులు చలించిపోయి, మంచి కార్యక్రమంలో పాల్గొన్నాం అని ఆనందపడ్డారు.....

## ఘనంగా ఉషశ్రీ జన్మదిన వేడుకలు జరుపుకున్న

### మండల వైసీపీ శ్రేణులు



సోమందేపల్లి : మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ వద్ద వైసీపీ శ్రేణులు శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. మండల కన్వీనర్ గజేంద్ర ఆధ్వర్యంలో జడ్పిటిసి అశోక్ పట్టణ అధ్యక్షులు గోవిందమ్మ గారి శ్రీనివాసులు పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజు నాథ్ సమక్షంలో భారీ కేకులు కట్ చేశారు. తొలుత వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఉషశ్రీ చరణ్ నాయకత్వంలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వైసిపి కన్వీనర్ గజేంద్ర పిలుపునిచ్చారు. ఉషశ్రీ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలోమాజీ కన్వీనర్ నారాయణరెడ్డి, ఉప కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, సర్పంచ్ నరసింహామూర్తి, కంబాలప్ప, కిష్టప్ప, మండల బూత్ కన్వీనర్ సూర్యప్రతాప్ రెడ్డి, యువజన అధ్యక్షులు జీత్తు రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు బాలాజీ,యూత్ నరసింహమూర్తి, ట్రాక్టర్ శ్రీరాములు, బండా శివ ప్రసాద్, ఇమామ్ వలి,వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.....

## కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులుగా విశ్వనాథ్ రెడ్డి



సోమందేపల్లి : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విశ్వనాథరెడ్డి కి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించారు. ఎన్నో ఏళ్లగా కాంగ్రెస్ పార్టీ కోసం పాటుపడుతున్న వారికి అధిష్టానం గుర్తింపు పదవులు ఇచ్చి వారికి తగిన గౌరవం లభించింది. ఇందులో భాగంగా రాయప్ప కు జిల్లా కార్యదర్శి గా నియమించారు. వారికి గురువారం కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ గంగాధర్ ఆధ్వర్యంలో విశ్వనాథ రెడ్డి స్వగృహానికి వెళ్లి శాలువా కప్పి పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ తన ఊపిరి ఉన్నంతవరకు కాంగ్రెస్ లో ఉంటానని అహర్నిశలు పార్టీ అభివృద్ధికి పాటుపడతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ వెంకటేష్ మారుతి తదితరులు పాల్గొన్నారు....

## జిల్లా ఎస్పీ శ్రీ ఎస్ సతీష్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు..

భక్తులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా షాపు నిర్వాహకులు సహకరించాలి...

గోపురం గేటుసత్తెమ్మ గుడి రహదారిలో ట్రాఫిక్ నియంత్రణపై సమావేశం... సీఐ యువరాజు..

భక్తులకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని పుట్టపర్తి అర్బన్ సీఐ యువరాజు సూచించారు.



పుట్టపర్తి : పుట్టపర్తి ప్రసాంతి నిలయం గోపురం గేటు నుండి సత్తెమ్మ గుడి వరకు ఉన్న రహదారిలో ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపివేయడం వల్ల భక్తులు, ప్రజలు మరియు ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్‌లో కిరాణా షాపు నిర్వాహకులతో సమావేశం నిర్వహించి ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన పోలీసు నిబంధనలను సీఐ వివరించారు. వాహనాల పార్కింగ్‌ను క్రమబద్ధంగా నిలుపుకోవాలని సూచించారు. అలాగే ప్రతి షాపు నిర్వాహకుడు తమ షాపుల ముందు ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా నిలపకుండా చూడాలని, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రజల సౌకర్యం, భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించి ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ యువరాజు విజ్ఞప్తి చేశారు.

# బాలల భద్రతపై జిల్లా ఎస్పీ గారు ప్రత్యేక దృష్టి

జిల్లా ఎస్పీ పి. జగదీష్ గారి ఆదేశాలతో

విస్తృతంగా అవగాహన సదస్సులు

మహిళల భద్రత, గంజాయి అనర్థాలు, సైబర్ నేరాలపై

విద్యార్థులకు ప్రత్యేక హెచ్చరిక

ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో పోలీసుల దిశా నిర్దేశం

అనంతపురం : బాలల భద్రత, వారి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ ఖ్రూ గారు ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. జిల్లా ఎస్పీ గారి ఉత్తర్వుల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా పలు ప్రభుత్వ పాఠశాలలు, సమగ్ర సంక్షేమ వసతి గృహాలను (ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ హాస్టల్స్) పోలీస్ అధికారులు, సిబ్బంది సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు చట్టాలపై, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

### గంజాయితో జీవితాలు అంధకారం



అవగాహనలో భాగంగా... పోలీసులు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల జరిగే వినాశనాన్ని వివరించారు. గంజాయి, ఇతర వ్యసనాలకు బానిసలైతే బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థి దశలోనే ఇటువంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఎవరైనా గంజాయి విక్రయిస్తున్నా లేదా రవాణా చేస్తున్నా తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని



కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

### సైబర్ ఉచ్చులో పడకండి !



ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ఉండటానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని సూచించారు. అపరిచిత లింకులను క్లిక్ చేయవద్దని, లాటరీలు, ఉచిత బహుమతుల పేరిట వచ్చే మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆన్‌లైన్ వేధింపులకు గురైతే భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.

### చట్టాలపై అవగాహన.. స్వీయ రక్షణే ముఖ్యం

ఈ అవగాహన సదస్సులలో పోలీస్ అధికారులు విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ మరికొన్ని కీలక అంశాలపై అవగాహన కల్పించారు: మంచి స్పర్శ - చెడు స్పర్శ : చిన్నతనంలోనే ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే ఎలా గుర్తించాలి, తక్షణమే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు ఎలా తెలియజేయాలో వివరించారు. పోక్సో చట్టం & బాల్య వివాహాలు : బాలలపై జరిగే లైంగిక వేధింపుల నిరోధక చట్టం యొక్క ప్రాధాన్యతను వివరిస్తూనే.. బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను వివరించారు. ట్రాఫిక్ నిబంధనలు : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మైనర్లు వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు.

### ఆపదలో ఉంటే.. వెంటనే సంప్రదించండి !

విద్యార్థులు ఎలాంటి అభద్రతా భావానికి లోనైనా, సమస్యల్లో చిక్కుకున్నా తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉండే హెల్ప్‌లైన్ నంబర్ల గురించి పోలీసులు వివరించారు.

కీలక హెల్ప్‌లైన్ నంబర్లు :

చైల్డ్ హెల్ప్‌లైన్: 1098

పోలీస్ అత్యవసర సేవలు: 100 / 112

సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్: 1930

## ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే రూ.7,500కి పెరగనుందా..? కేంద్రం నిర్ణయం..!

ఈపీఎఫ్‌వో పెన్షన్ పరిమితి పెంచాలనే డిమాండ్లు తీవ్రతరం అవుతున్నాయి. ప్రస్తుతం కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యిగా ఉంది. అయితే దీనిని రూ.7,500కు పెంచాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పెంచుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు క్లారిటీ లేదు. ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ ప్రస్తుతం రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్నేళ్లుగా ఈ విషయంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అంతేకాకుండా ఆందోళన కూడా చేపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూనే ఉన్నాయి. ఈపీఎస్-95 పథకం కింద కనీస పెన్షన్ రూ.వెయ్యిగా 2014లో నిర్ణయించారు. అయితే గత 11 ఏళ్లుగా ఇందులో ఎలాంటి మార్పులు చేయలేదు. పెరుగుతున్న ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యల్బణం, మెడికల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పరిమితిని పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అందులో భాగంగా మార్చి 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొంటున్నారు. ఈపీఎస్-95 జాతీయ ఆందోలన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు జరుగుతున్నాయి.






### రూ.7,500కు పెంచాలని డిమాండ్

ప్రస్తుతం ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ పరిమితి రూ.వెయ్యి ఉండగా.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల క్రమంలో రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 30 నుంచి 35 సంవత్సరాలుగా లక్షలాది మంది పెన్షనర్లు ఈపీఎఫ్‌వోకు విరాళాలు అందిస్తున్నారు. ప్రస్తుతం సగటు నెలవారీ పెన్షన్ రూ.1,171గా ఉంది. అయితే తమ రోజువారీ ఖర్చులను ఈ పెన్షన్ సరిపోవడం లేదని పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. అనేక ప్రభుత్వ పథకాలు చందాలు కూడా లేకుండా పెన్షన్ అందిస్తున్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పెన్షన్ రిటైర్మెంట్ అయ్యాక వృద్ధాప ఖర్చులకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస పెన్షన్ పరిమితి రూ.7,500కు పెంచి మెరుగైన సామాజిక భద్రత లభిస్తుందని డిమాండ్ చేస్తున్నారు.

### డూ ఆర్ డై పేరుతో నిరసన

డూ ఆర్ డై పేరుతో ఉద్యోగ సంఘాలు ఈ నిరసన చేపడుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని పెన్షనర్లు ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అనేక రాజకీయ పార్టీల ఎంపీలు కూడా ఈ నిరసనలకు మద్దతు తెలుపుతున్నారు. ఇక పెన్షన్ పరిమితి పెంచడంతో పాటు డియర్ నెస్ అలవెన్స్, కుటుంబ పెన్షన్, పెన్షనర్ల కుటుంబసభ్యులు ఉచిత ఆరోగ్య సంరక్షణ కోసం డిమాండ్ చేస్తున్నారు. నవంబర్ 4,2022న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ అధిక పెన్షన్ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. 8.1 మిలియన్ల మంది పెన్షనర్లు తొమ్మిది ఏళ్లుగా పెన్షన్ లిమిట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావడం లేదు.

## FDI నిబంధనల్లో సడలింపు! ఇక చైనా కంపెనీలకు తలుపులు తెరిచినట్టేనా?



ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ ఖీణ× నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. 2020లో భూ సరిహద్దు దేశాల పెట్టుబడులకు తప్పనిసరి అనుమతి విధానాన్ని (ప్రెస్ నోట్-3) సడలించింది. దీనివల్ల చైనా వంటి దేశాల కంపెనీలు భారతీయ సంస్థలతో జాయింట్ వెంచర్‌లు ఏర్పాటు చేయడానికి సులభతరం అవుతుంది. IBC, కార్పొరేట్ చట్టాల్లో సవరణలకూ ఆమోదం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ఈ నిర్ణయంతో భారతదేశంతో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు కొంత ఉపశమనం లభించింది. ముఖ్యంగా చైనాకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్‌ల ద్వారా వ్యాపారం చేయడానికి మార్గం సుగమమైంది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రెస్ నోట్-3 అనే విధానాన్ని అమలు చేసింది. దీని ప్రకారం భారత్‌తో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడులకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి అవసరం. దీనిని అవకాశవాద టేకోవర్లు లేదా భారతీయ కంపెనీలను విదేశీ సంస్థలు ఆక్రమించకుండా నిరోధించడానికి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు కేంద్రం ఆ నిబంధనల్లో కొంత సడలింపు ఇచ్చింది. దీని వల్ల చైనా సహా సరిహద్దు దేశాలకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి పెట్టుబడులు పెట్టడానికి సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని భారతీయ కంపెనీలు చైనా సంస్థలతో జాయింట్ వెంచర్‌ల కోసం ఎదురుచూస్తున్నాయి.

### IBC, కార్పొరేట్ చట్టాల్లో మార్పులు

ఈ సమావేశంలో ప్రభుత్వం ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్‌కు సంబంధించిన సవరణలకూ ఆమోదం తెలిపింది. 2025లో తీసుకురాబోయే సవరణల ద్వారా దివాలా ప్రక్రియను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కార్పొరేట్ చట్టాల సవరణ బిల్లుకూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం చైనా భారత్‌కు రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2024-25లో భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 14.25 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో ఇది 16.66 బిలియన్ డాలర్లుగా ఉంది. మరోవైపు చైనా నుంచి దిగుమతులు 113.45 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు కూడా పెరిగింది. 2023-24లో ఇది సుమారు 85 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25లో 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో భారత్ చైనాకు ఎగుమతులు 15.88 బిలియన్ డాలర్లు, దిగుమతులు 108.18 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

# తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. రేపే ప్రారంభం.. రూట్, టైమింగ్స్ ఇవే..



తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణకు రైల్వేశాఖ మరో అమృత్ భారత్ రైలు ప్రకటించింది. ఇది తమిళనాడు నుంచి కేరళ మీదుగా ఏపీ, తెలంగాణకు సర్వీసులు అందించనుంది. ఈ నెల 11వ తేదీన దీనిని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రకటన వచ్చింది. తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు తీపికబురు. ఈ మేరకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో అనేక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సర్వీసులు అందిస్తుండగా.. మరో రైలు సామాన్య ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టేందుకు రెడీ అయింది. ఈ మేరకు రైలు ప్రారంభానికి ముహూర్తం కూడా ఫిక్స్ అయింది. ఈ కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 11వ తేదీన ప్రారంభించనున్నట్లు రైల్వేశాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే ఈ రైళ్ల టైమ్ షెడ్యూల్స్, ఏయే స్టేషన్లలో ఆగుతుంది? అనే వివరాలను కూడా ప్రకటించింది. వాటి వివరాలు ఏంటో ఒకసారి చూద్దాం.

### ఈ ప్రాంతాల మధ్య సర్వీసులు

నాగర్ కోయిల్-చర్లపల్లి-నాగర్ కోయల్ మధ్య కొత్త అమృత్ భారత్ రైలు ప్రారంభించేందుకు రైల్వే బోర్డు అనుమతులు మంజూరు చేసినట్లు మార్చి 10వ తేదీన దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. తమిళనాడులోని నాగర్ కోయిల్, హైదరాబాద్‌లోని చర్లపల్లి మధ్య ఈ రైలు సర్వీసులు అందించనుంది. బుధవారం ఈ రైలు ప్రారంభం కానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి(06357) రైలు బుధవారం 17.30 గంటలు నాగర్ కోయిల్ నుంచి బయల్దేరుతుంది. వల్లియూర్ స్టేషన్‌కు 18.20, తిరుణెవల్లికి రూ.19.35, కొవిల్ పట్టికి 20.33, సాతూర్‌కు 20.53కు, విరుదునగర్‌కు 21.53 గంటలకు, మధురైకు 22.40కు, దుండిగల్‌కు 23.43కు, తిరుచాచిపల్లి 01.40, తంజావూర్ 02.43, పాపనాశనంకు 03.05 గంటలకు, కుంభకోణంకు 03.18కు, చిదంబరంకు 5 గంటలు, విల్లుపురం జంక్షన్‌కు 06.55 గంటలకు, చెన్నై ఎగ్మోర్‌కు 09.55కు, సుళ్లూరుపేటకు 11.48కు, నెల్లూరుకు 13.18కు, ఒంగోలుకు 14.48కు, చీరాలకు 15.20కు, బాపట్లకు 15.35కు, తెనాలికి 16.48 గంటలకు చేరుకుంటుంది.

### నాలుగు రాష్ట్రాలకు కనెక్టివిటీ

ఇక గుంటూరుకు 17.40 గంటలకు, సత్తెనపల్లికి 18.59 గంటలకు, మిర్యాలగూడకు 20.59 గంటలకు, నల్లగొండకు 21.29 గంటలకు చేరుకోనుంది. ఇక చర్లపల్లికి 23.45 గంటలకు చేరుకుంటుందని రైల్వేశాఖ తన ప్రకటనలో తెలిపింది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కవర్ చేస్తోంది. దీంతో నాలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్ క్లాసులు అందుబాటులో ఉంటాయి. సదూర ప్రాంతాలకు వెళ్లేవారికి ఇది సేవలు అందించనుంది. తక్కువ ధరతో వీటిల్లో ప్రయాణం చేయవచ్చు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి రెండు అమృత్ భారత్ రైళ్లు ప్రయాణం చేస్తున్నాయి. ఇది మూడో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌గా చెప్పవచ్చు. అటు త్వరలో చర్లపల్లి-కామాఖ్య మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే రైల్వేశాఖ నుంచి ప్రకటన రాగా.. త్వరలోనే ప్రారంభించనున్నారని తెలుస్తోంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా పూర్తి చేయాలి

## జైపూర్ ఎంపీఓ శ్రీపతి బాపురావు



జైపూర్, : మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని ఇందారం ,టేకుమట్ల,శివ్వారం,పౌనూర్,ఎల్కంటి గ్రామపంచాయతీలను గురువారం జైపూర్ మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు సందర్శించారు.గ్రామపంచాయతీ లలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను మరియు హట్ ద్వేలర్స్ గెజిటెడ్ వెరిఫికేషన్ లో భాగంగా అన్ని గ్రామ పంచాయితీ లలో ఇందిరమ్మ ఇళ్లను వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.అంగన్వాడి కేంద్రాలను సందర్శించి రికార్డులను పరిశీలించి పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని,గర్భిణీ స్త్రీలకు వైద్య సదుపాయాలు,మందులు సక్రమంగా అందేలా చూడాలని,సరైన సమయంలో టీకాలు 100% వేయాలని ఆయా అధికారులకు సూచించారు.అంతేకాకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు జరగకుండా,పారదర్శకంగా షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని బిఎల్ఓ లకు,జిపిఓ లకు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ తోపాటు హౌసింగ్ ఏఈ కాంక్ష,సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# రైతుల జోలికొస్తే అటవీశాఖపై దాడులు తప్పవు:

## బీజేపీ నేత కొయ్యల ఏమాజి హెచ్చరిక...



నెన్నెల, : గత అనేక సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లో అటవీశాఖ అధికారులు జోక్యం చేసుకుంటూ,వారిపై అక్రమ కేసులు బనాయిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని బీజేపీ రాష్ట్ర నేత, జడ్పీటీసీల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి హెచ్చరించారు. అధికారుల వేధింపులు ఇలాగే కొనసాగితే రైతులు తిరగబడి దాడులు చేయడానికి కూడా వెనుకాడరని ఆయన స్పష్టం చేశారు. గురువారం నెన్నెల మండలం పరిధిలోని సర్వే నెంబర్ 671, 672 లలో ఉన్న సుమారు 1500 ఎకరాల ప్రభుత్వ (పరంపోగు) భూమిని బాధిత రైతులతో కలిసి ఆయన పరిశీలించారు.

### పట్టాలున్నా వేధింపులు.. శోచనీయం!

ఈ సందర్భంగా కొయ్యల ఏమాజి మాట్లాడుతూ.సదరు భూముల్లో గత ముప్పై ఏళ్లుగా అనేక మంది పేద రైతులు వ్యవసాయం చేసుకుంటున్నారని, వారికి ప్రభుత్వం చట్టబద్ధంగా పట్టాలు కూడా మంజూరు చేసిందని గుర్తుచేశారు. దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఇటీవల అటవీశాఖ అధికారులు అక్రమంగా ప్రవేశించి, రైతులను చేలల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. అంతేకాకుండా పేద రైతులపై తప్పుడు కేసులు నమోదు చేసి, జైళ్లకు పంపిస్తూ తీవ్ర వేధింపులకు గురిచేయడం శోచనీయమన్నారు. 'రైతులకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడం దుర్మార్గం. అధికారులు ఇప్పటికైనా రైతుల జోలికి రావడం మానుకోవాలి. లేనిపక్షంలో బాధిత రైతులతో కలిసి అటవీశాఖ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని అన్నారు. రైతుల భూముల పరిశీలన కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, శైలేందర్ సింగ్, గోవర్ధన్, శ్రావణ్ కుమార్ లతో పాటు రైతు కూలీ సంఘం నాయకులు రత్నం తిరుపతి, బనేష్, శివలింగయ్య, మొహిద్ ఖాన్, గంగారాం, సునీత, బొందయ్య మరియు పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొన్నారు

# అటవీ అధికారుల వేధింపుల వల్లే రైతు ఆత్మహత్యాయత్నం

ఏ అటవీ అధికారులపై హత్యాయత్నం కేసు పెట్టాలి

ఏ బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి డిమాండ్




మంచిర్యాల. : అటవీశాఖ అధికారులు వేధింపులకు గురి చేయడం, భూమిని సాగు చేయనివ్వక పోవడం వల్లనే నూకల తిరుపతి అనే పేద రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జడ్పీటీసీ ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కొయ్యల ఏమాజి విమర్శించారు. వేమనాపల్లి మండలం చామనపల్లి గ్రామానికి చెందిన నూకల తిరుపతి అనే రైతు పురుగుల మందు తాగి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏమాజి ఆసుపత్రికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సంవత్సరం అటవీశాఖ అధికారులు వ్యవసాయ పంటలు సాగు చేయనివ్వక పోవడం వల్లనే మనస్థాపం చెంది ఆత్మహత్యాయత్నం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆత్మహత్యాయత్నం చేసుకోవడానికి కారణమైన అటవీశాఖ అధికారులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని లేకుంటే దాడులు తప్పవని హెచ్చరించారు.

## సమయస్ఫూర్తి చాటిన బ్లూకోల్ట్స్:

# కాలువలో పడి ఉన్న వృద్ధురాలి రక్షణ

**వరంగల్ జిల్లా ఇంచార్జ్ జూలై 16:** విధి నిర్వహణలో నిరంతరం అప్రమత్తంగా ఉండే బ్లూకోల్ట్స్ సిబ్బంది మరో సారి మానవత్వాన్ని చాటుకున్నారు. కాలువలో పడి ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధురాలిని సకాలంలో రక్షించి ప్రాణాలు నిలిపారు.ఈ హృదయ విదారక సంఘటన నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.

**ప్రాణ నిలిపిన కానిస్టేబుల్ రమేష్:**

పోలీస్ స్టేషన్ పరిధిలో విధుల్లో ఉన్న బ్లూకోల్ట్ అధికారి రమేష్ స్థానిక కాలువలో ఓ వృద్ధురాలు పడి ఉండటాన్ని గమనించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించి,ఆమెను సురక్షితంగా బయటకు తీశారు. వృద్ధురాలి పరిస్థితి విషమంగా ఉండటంతో వెంటనే నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**చికిత్స పొందుతున్న వృద్ధురాలు:**

ప్రస్తుతం ఆసుపత్రిలో చేరిన వృద్ధురాలు తీవ్ర అస్వస్థత వల్ల మాట్లాడలేని స్థితిలో ఉన్నారు. వైద్యులు ఆమెకు అత్యవసర చికిత్సఅందిస్తూ పర్యవేక్షిస్తున్నారు. బాధితురాలి వివరాలు సేకరించేందుకు, ఆమె కుటుంబ సభ్యులను గుర్తించేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సకాలంలో స్పందించి వృద్ధురాలి ప్రాణాలను కాపాడిన బ్లూకోల్ట్ అధికారి రమేష్‌ను స్థానిక ప్రజలు, ఉన్నతాధికారులు ముక్త కంఠంతో అభినందించారు. "పోలీసులు అంటే కేవలం శాంతిభద్రతలే కాదు, ఆపద లో ప్రాణాలు కాపాడేదేవుళ్లు అంటూ స్థానికులు ప్రశంసల వర్షం కురిపించారు.

# కామాఖ్య దేవి ఆలయంలో

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జనక్ ప్రసాద్!

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి । జులై 16 మందమర్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని బురదగూడలో ఉన్న కామాఖ్య దేవి ఆలయంలో గురువారం ఐఎన్‌టీయూసీ నాయకులు, రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ బి. జనక్ ప్రసాద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి సతీమణి పద్మావతి కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ మాట్లాడుతూ,

# పాత సింగరేణి క్వార్టర్లు.. కోట్ల రూపాయల మరమ్మతులు.. కార్మికుల ఆస్తులకు భద్రత ఎక్కడ?




### కార్మిక నాయకుల మౌనం వెనుక కారణమేంటి?

మంచిర్యాల్, : సింగరేణి కార్మికుల నివాస క్వార్టర్లు దశాబ్దాల క్రితం నిర్మించబడ్డాయి. అప్పటి నుంచి గోడలకు ప్లాస్టరింగ్, పెయింటింగ్, చిన్నచిన్న మరమ్మతులు, విద్యుత్ వైరింగ్ తదితర పనులను టెండర్ల ద్వారా అనేకసార్లు చేపట్టారు. మరి ఇన్ని సంవత్సరాలుగా కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా, క్వార్టర్లలో విద్యుత్ భద్రత ఎంతవరకు మెరుగుపడింది? మరమ్మతులు నిజంగా కార్మికుల భద్రత కోసమే జరుగుతున్నాయా? లేక కేవలం పనులు జరిగినట్లు చూపించడానికే పరిమితమవుతున్నాయా, ఒకప్పుడు ఫ్యాన్లు, బల్బులు మాత్రమే ఉపయోగించిన ఇళ్లలో నేడు మిక్సర్ గ్రైండర్, ఫ్రిజ్, వాషింగ్ మిషన్, వాటర్ హీటర్, ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కండిషనర్ (ఏసీ) వంటి అధిక విద్యుత్ వినియోగించే పరికరాలు సాధారణమయ్యాయి. ఈ పెరిగిన విద్యుత్ లోడ్‌ను దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసిన వైరింగ్ భరించే సామర్థ్యం ఉందా? దీనిపై ఎప్పుడైనా సాంకేతిక సర్వే నిర్వహించారా? వైరింగ్ జీవితకాలం ఎంత? అవసరమైతే పూర్తిస్థాయిలో మార్చే చర్యలు ఎందుకు చేపట్టడం లేదు? సింగరేణి యాజమాన్యం ప్రతి ఏడాది క్వార్టర్ల మరమ్మతుల కోసం కోట్ల రూపాయలు టెండర్ల ద్వారా వెచ్చిస్తోంది. అయితే ఆ పనుల్లో పాత వైరింగ్‌ను పూర్తిగా తొలగించి కొత్త వైరింగ్ ఏర్పాటు చేస్తున్నారా? లేక గోడలకు రంగులు వేయడం, చిన్నచిన్న మరమ్మతులకే పరిమితమవుతున్నారా? టెండర్లలో విద్యుత్ భద్రతకు ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారు? ఖర్చు చేసిన నిధులు, చేపట్టిన పనుల వివరాలను కార్మికులకు ఎందుకు వెల్లడించడం లేదు? ఇటీవల షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్నిప్రమాదాల్లో కార్మికులు తమ జీవితకాల శ్రమతో కొనుగోలు చేసిన లక్షల రూపాయల విలువైన ఫర్నిచర్, గృహోపకరణాలు, ఇతర వస్తువులను కోల్పోతున్నారు. పాత వైరింగ్ కారణంగా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? బాధిత కార్మికుడికి పరిహారం ఎవరు చెల్లిస్తారు? యాజమాన్యమా? కాంట్రాక్టర్‌దా? లేక ఎవరూ బాధ్యత వహించరా?

### కార్మిక నాయకుల మౌనం వెనుక కారణమేంటి?

ఇంత జరుగుతున్నా కార్మిక నాయకుల మౌనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కార్మికుల జీతాలు, బదిలీలు, ఇతర సమస్యలపై తరచూ స్పందిస్తూ పోరాటాలు చేసే కార్మిక నాయకులు... కార్మికుల ప్రాణాలు, వారి కష్టార్జిత ఆస్తుల భద్రతకు సంబంధించిన ఈ కీలక అంశంపై ఎందుకు గట్టిగా మాట్లాడటం లేదు? పాత వైరింగ్‌ను పూర్తిస్థాయిలో మార్చాలని, అన్ని క్వార్టర్లలో విద్యుత్ భద్రతా ఆడిట్ నిర్వహించాలని యాజమాన్యంపై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు? ప్రతి అగ్నిప్రమాదం తర్వాత బాధిత కుటుంబాన్ని పరామర్శించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా శాశ్వత పరిష్కారం కోసం పోరాడాల్సిన బాధ్యత కార్మిక నాయకులపై కూడా ఉందనే అభిప్రాయం కార్మికుల్లో వ్యక్తమవుతోంది. ప్రమాదం జరిగిన తర్వాత విచారం వ్యక్తం చేయడం కాదు... ప్రమాదం జరగకుండా నివారించడమే నిజమైన సంక్షేమం. అందుకే సింగరేణి పరిధిలోని అన్ని క్వార్టర్లలో స్వతంత్ర సాంకేతిక నిపుణులతో విద్యుత్ భద్రతా ఆడిట్ నిర్వహించి, అవసరమైన చోట పూర్తిస్థాయిలో కొత్త వైరింగ్ ఏర్పాటు చేయాలి. గనిలో ప్రాణాలను పణంగా పెట్టి పనిచేసే కార్మికుడు తన కష్టార్జితంతో సంపాదించిన ఆస్తిని కాపాడే బాధ్యత కూడా సింగరేణి యాజమాన్యానిదే. ఈ అంశంపై యాజమాన్యం, కార్మిక నాయకులు, ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది.

# ఎమ్మెల్యే కోవ లక్ష్మికి వినతిపత్రం అందజేసిన బాండే యెర్ సర్పంచ్ కుమ్రం భీంరావు

## గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి

ఆసిఫాబాద్ : కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండలం పరిధిలోని బాండే యెర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుమ్రం భీంరావు గురువారం జిల్లా కేంద్రంలో ఆసిఫాబాద్ శాసనసభ్యురాలు (ఎమ్మెల్యే)కోవ లక్ష్మిని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తూ,అభివృద్ధి పనుల నిమిత్తం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గ్రామపంచాయతీ పరిధిలో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచడం, అలాగే వివిధ ప్రజా అవసరాల నిమిత్తం షెడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని సర్పంచ్ కే. భీంరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సర్పంచ్ విన్నపంపై ఎమ్మెల్యే కోవ లక్ష్మి సానుకూలంగా స్పందించారు. నియోజకవర్గంలోని గ్రామాలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంటూ, బాండే యెర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు.



# భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా శాకంభరీ నవరాత్రులు

# రెండో రోజు 'కపాలినీ మాత', 'భగమాలినీ మాత'గా అమ్మవారి దర్శనం!

వేడుకగా తిథిమండల దేవతాయజనం

; బ్రహ్మ ఉపాసన పూజలు

భక్తులకు సత్సంతానసౌభాగ్యాలు

ప్రసాదించే మహోత్సవం

ఆలయ ప్రధాన అర్చకులు

శ్రీ భద్రకాళి శేషు, ఈఓ రామల సునీత





**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో జూలై 16:** కాకతీయుల రాజధాని, చారిత్రాత్మక ఏకశిలానగరం గా ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతు న్నాయి. గురువారం (జూలై 16) నాటికి ఈ ఉత్సవాలు రెండవ రోజుకు చేరుకు న్నాయి. అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు.

**శాస్త్రోక్తంగా విశేష పూజలు హోమాలు:**

ఉత్సవాల్లో భాగంగా ఉదయం 4:00 గంటలకే ఆలయ అర్చకులు నిత్యాహ్నికంనిర్వహించారు. అనంతరం దీక్షా హోమం జరిపి చతుస్థానార్చనను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

**రెండు విశేష రూపాల్లో అమ్మవారి అలంకరణ:**

తిథిమండల దేవతాయ జనంలో భాగంగాఅమ్మవారి షడ్వేరాలలో జ్ఞానశక్తిని, క్రియాశక్తిని ఆరాధిస్తూ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.

**కపాలినీ మాత:** జ్ఞానశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి అమ్మవారిని 'కపాలినీ మాత' గా అలంకరించారు. సృష్టిని అసురీ శక్తుల విధ్వంసం నుండి కాపాడే ఈ తల్లి, పైశాచిక శక్తులను సంహరించి, దైవీ శక్తుల విజయ సంకేతంగారాక్షసుల కపాలాలను మాలగా ధరిస్తుందని పురాణాలు చెబుతున్నాయి.

**భగమాలినీ మాత:** క్రియాశక్తిని షోడశీ క్రమాన్ని అనుసరించి 'భగమాలినీ మాత' గా అలంకరించి ఆరాధనలు జరిపారు. ఈ తల్లిని 'బ్రాహ్మీ శక్తి' అని కూడా పిలుస్తారు. భగమాలినీ మాతను ఉపాసించడం వల్ల భక్తులకు సత్సంతానసౌభాగ్యాలు సిద్ధిస్తాయని ఆలయ పండితులు పేర్కొన్నారు.

**విదియ తిథి అధిదేవత పూజలు:**

నవరాత్రుల రెండో రోజు విదియ తిథి కావడం వల్ల, ఈ తిథికి అధిదేవతయైన సృష్టికర్త బ్రహ్మ దేవుని ఉపాసన, బ్రహ్మ యజనం కూడా అత్యంత భక్తిశ్రద్ధల తో నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ వేడుకల పర్యవేక్షణను, ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రామల సునీత దగ్గరుండి చూసుకున్నారు. శాకంభరీ నవరాత్రుల పురస్కరించుకుని భద్రకాళీ క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది.

# అందరి నాదం ఒకటే నినాదం

సిద్ధాపూర్ ను రక్షించుకుందాం

పార్టీ లకు అతీతంగా ఐక్యతగా పోరాడుదాం.

డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట

కమిటీ చైర్మన్ ఎమ్మే సత్యనారాయణ.

ఎంపీ డీకే అరుణమ్మకు వినతిపత్రం అందజేత.





**కొత్తూర్,** అందరి నాదం ఒకటే నినాదం సిద్ధాపూర్ ను రక్షించుకుందాం. ఐక్యతతో పార్టీలకతీతంగా పోరాడుదామని డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ అన్నారు.డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపేందుకు, గురువారం ఎంపీ డీ కే అరుణమ్మ సిద్ధాపూర్ గ్రామానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్ ఎమ్మె సత్యనారాయణ ఆమెకు డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతు తెలిపాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సిద్ధాపూర్ చుట్టూ ఉన్న సుమారు 40 గ్రామాలకు డంపింగ్ యార్డ్ ఎఫెక్ట్ ఉంటుందని అన్నారు. ఈ ప్రాంతంలో దాదాపు చిన్న సన్నకారు రైతులే ఉన్నారని పొట్ట కొట్టి వారి జీవితాలను రోడ్డున వేయొద్దని వేడుకున్నారు. మేమంతా ఒక తల్లి పిల్లలమని పార్టీ జెండా, ఎజెండా పక్కనపెట్టి పోరాడుదామని పిలుపునిచ్చారు.రైతు కాండువతో చలో సెక్రటేరియట్ గాని చలో కలెక్టరేట్ అని ఏ ఒక్కరు పిలుపునిచ్చిన లక్ష మందితో విజయవంతం చేయాలని అన్నారు.భార్యా పిల్లలను వదులుకొని పనిచేస్తున్నామని ప్రభుత్వం జీవో నెంబర్ 641 రద్దు చేయకపోతే చివరకు ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమవుతామని హెచ్చరించారు.డంపింగ్ యార్డ్ రద్దుకు మద్దతు తెలిపిన ఎంపీ డీకే అరుణమ్మకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంల, బిజెపి నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య, సిద్ధాపూర్ మాజీ ఎంపిటిసి వడ్డే బాలయ్య, తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ హమదాపురం నరసింహ గౌడ్, బిజెపి కొత్తూరు నందిగామ మండలాల అధ్యక్షులు, అత్తాపురం మహేందర్ రెడ్డి, వడ్ల అరవింద్ చారి, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## ఇండిగో CEO రాజీనామా..! ఆయన ప్లేస్‌లో సంస్థను నడిపించేది ఎవరంటే?



భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎదురైన కార్యకలాపాల సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. తాత్కాలికం గా రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలు చేపడతారు. భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. గత మూడు నెలలుగా ఎయిర్‌లైన్ కార్యకలాపాల్లో ఎదురైన సమస్యల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. కంపెనీ విడుదల చేసిన ప్రకటన ప్రకారం కొత్త సీఈఓని నియమించే వరకు ఎయిర్‌లైన్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ భాటియా సంస్థ నిర్వహణ బాధ్యతలను చేపడతారు. ఇండిగోను నిర్వహిస్తున్న సంస్థ ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ చైర్మన్ విక్రమ్ సింగ్ మెహతా మాట్లాడుతూ.. కంపెనీ సంస్కృతిని బలోపేతం చేయడం, కార్యాచరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం, వినియోగదారులకు మరింత విశ్వసనీయమైన సేవలను అందించడం లక్ష్యంగా రాహుల్ భాటియా తిరిగి బాధ్యతలు చేపడుతున్నారని తెలిపారు.

### 4,500 విమానాలు రద్దు

గత డిసెంబర్ మొదటి వారంలో ఇండిగో దాదాపు 4,500 విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. పైలట్ డ్యూటీ సమయాలకు సంబంధించిన ప్రభుత్వ నిబంధనలను పాటించడంలో సమస్యలు తలెత్తడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఎయిర్‌లైన్ క్షమాపణలు చెప్పింది. ఈ సంఘటన భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగంలో పోటీ పరిస్థితులపై కూడా చర్చకు దారి తీసింది. ఇండిగోలో అతిపెద్ద వాటాను ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ కలిగి ఉంది. డిసెంబర్ నాటికి ఈ సంస్థకు ఇండిగో ఆపరేటర్ అయిన ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్‌లో సుమారు 35.69 శాతం వాటా ఉంది.

### షేర్ మార్కెట్‌లో పెరుగుదల

సీఈఓ రాజీనామా వార్తల మధ్య కూడా కంపెనీ షేర్లు పెరుగుదల నమోదు చేశాయి. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ లిమిటెడ్ షేర్లు బీఎస్ఈలో 3.46 శాతం లేదా రూ.146.45 పెరిగి రూ.4,382.45 వద్ద ముగిశాయి. ట్రేడింగ్ సమయంలో షేర్ ధర రూ.4,475.25 వరకు పెరిగింది. నిపుణుల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గడం, యుద్ధ ఉద్రిక్తతలు తగ్గవచ్చని డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యల కారణంగా విమానయాన రంగ షేర్లకు మద్దతు లభించిందని చెబుతున్నారు.

## మహిళలకు అదిరిపోయే శుభవార్త.. ష్యూరిటీ లేకుండా 10లక్షల వరకు లోన్.. ఇలా చేస్తే చాలు!



కేంద్ర ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ద్వారా రూ.10 లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. సొంత వ్యాపారం ప్రారంభించాలనుకునే లేదా విస్తరించాలనుకునే మహిళలకు ఇది గొప్ప అవకాశం. శిశు, కిషోర్, తరుణ్ లోన్ల ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా సులభంగా రుణాలు పొందవచ్చు. కాబట్టి దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన పత్రాల ఏమిటో తెలుసుకోండి. ఒకప్పుడంటే మహిళలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితమయ్యేవారు. కానీ ఇప్పుడు పురుషులతో సమానంలో అన్ని రంగాల్లో వాళ్లు కూడా రానిస్తున్నారు. పురుషులకు తాము కూడా తక్కువేమి కాదని నిరూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వారిని మరింత ఆర్థికంగా బలపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం సరికొత్త నిర్ణయం తీసుకుంది. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకంతో మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోల్పడుతుంది. ఈ పథకం కింద సొంత వ్యాపారం పెట్టుకోవాలనుకునే మహిళలకు కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షల వరకు ష్యూరిటీ లేని రుణాలను అందిస్తోంది. కాబట్టి ఈ పథకం కింద ఎలా రుణాలు పొందాలి.. దీనికి ఎలా దరఖాస్తు చేసుకోవాలో పూర్తి సమాచారం తెలుసుకుందాం. ప్రధాన మంత్రి ముద్ర యోజన పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే స్వయం ఉపాధిని ప్రోత్సహించడం. అంటే ఈ పథకంలో ఉన్న పెద్ద వెసులుబాటు ఏమిటంటే మీరు ఎలాంటి ష్యూరిటీ లేకుండా లోన్ పొందవచ్చు. మహిళా వ్యవస్థాపకులను ప్రోత్సహించడానికి, ముఖ్యం ప్రభుత్వం దీనిని మూడు వర్గాలుగా విభజించింది అవేంటంటే, శిశు లోన్, కిఫోర్ లోన్, తరుణ్ లోన్

**మూడు వర్గాలుగా లోన్ విభజన**

శిశు లోన్: ఇది కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించాలనుకునే వారికి లేదా చాలా చిన్న స్థాయిలో ఉన్న వ్యాపారుల కోసం ఉద్దేశించబడింది దీనికి కింద రూ. 50,000 వరకు రుణం పొందవచ్చు.

కిషోర్ లోన్: వ్యాపారాన్ని ఇప్పటికే ప్రారంభించి, దానిని మరికొంత విస్తరించాలనుకునే వారికి ఈ లోన్ ఇస్తారు. దీనికి కింద రూ. 50,000 నుండి రూ. 5 లక్షల వరకు రుణం పొందచ్చు.

తరుణ్ లోన్: ఎవరైనా వ్యాపారం స్టార్ట్ చేసి బాగా నడుస్తుంటే దాన్ని పెద్ద ఎత్తున విస్తరించడానికి లేదా ఆధునీకరించడానికి ఈ లోన్ ఇస్తారు. ఈ పథకం కింద రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు రుణం పొందచ్చువు.

**మహిళలకు ప్రత్యేక ప్రయోజనాలు**

ఈ ముద్ర పథకం కింద మహిళా దరఖాస్తుదారులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. అనేక బ్యాంకులు, ఆర్థిక సంస్థలు మహిళా వ్యవస్థాపకులకు 0.25% నుండి 0.50% వరకు ప్రత్యేక వడ్డీ రేటు రాయితీలను కూడా అందిస్తాయి. అంతేకాకుండా, రుణ ప్రక్రియ కూడా చాలా సులభం, గ్రామీణ, పట్టణ ప్రాంతాల మహిళలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందవచ్చు.

ఏ ప్రయోజనం కోసం రుణం పొందవచ్చు?

మీ ఆసక్తిని బట్టి మీరు ఏదైనా చిన్న వ్యాపారానికి దరఖాస్తు చేసుకోవచ్చు, టైలరింగ్ లేదా బోటిక్ షాప్, లేదా బ్యూటీ పార్లర్ లేదా సెలూన్ , టిఫిన్ సర్వీస్ లేదా ఊరగాయ-తాటి వ్యాపారం, చేతిపనులు, కుటీర పరిశ్రమలు, కిరాణా దుకాణం లేదా ఏదైనా చిన్న తయారీ యూనిట్ ఇలా మీరు ఏ వ్యాపారం పెట్టుకోవాలి అన్న ముధ్ర పథకం కింద లోన్ పొందచ్చు. దరఖాస్తు చేయాలి?

## ఏటీఎంలు వాడేవారికి గుడ్ న్యూస్.. ఇక నుంచి రూ.10, రూ.20, రూ.50 నోట్లు కూడా విత్ డ్రా.. ఎలానో చూడండి..



చిన్న విలువ నగదు డిమాండ్‌ను నోట్లు, నాణేల కలయిక ద్వారా తీర్చవచ్చని కేంద్ర ప్రభుత్వం రాజ్యసభలో ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి కీలక ప్రకటన చేశారు. ఏటీఎంల ద్వారా చిన్న కరెన్సీ నోట్ల విత్ డ్రాపై ప్రకటన చేశారు. ఏటీఎంలలో ప్రస్తుతం రూ.500, రూ.200, రూ.100 నోట్లు వస్తున్నాయి. అన్నింటికంటే రూ.500 నోట్లు ఎక్కువగా వస్తున్నాయి. అయితే పెద్ద నోట్లను మాత్రమే ఏటీఎం నుంచి విత్ డ్రా చేసుకునే వెసులుబాటు ఉండగా.. చిన్న నోట్లను ఉపసంహరించుకునే సదుపాయం ఇప్పటివరకు అందుబాటులో లేదు. అయితే త్వరలో ఏటీఎం నుంచి రూ.10, రూ.20, రూ.50 లాంటి చిన్న నోట్లను కూడా విత్ డ్రా చేసుకోవచ్చు. ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా సాంప్రదాయ ఏటీఎంల నుంచి చిన్న విలువ కలిగిన నోట్లను పంపిణీ చేసే కార్యక్రమం మోదలైందని రాజ్యసభలో కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని స్పష్టం చేశారు.

### తగినంతగా అందుబాటులో..

పార్లమెంట్‌లో ఓ ప్రశ్నకు పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. దేశంలో చిన్న నోట్ల కొరత లేదని, తగినంతగా అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రూ.10, రూ.20, రూ.50 చిన్న విలువ కలిగిన నోట్లు ఇప్పటికే తగినంత సంఖ్యలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.500, రూ.100, రూ.200 నోట్లు ఏటీఎంల నుంచి ఎక్కువగా వస్తున్నాయి. వీటి ద్వారా ఏదైనా కొనుగోలు చేయాలంటే చిల్లర సమస్య ఏర్పడుతుంది. ఇక ప్రజలు ఆన్‌లైన్‌లో ఎక్కువగా చెల్లింపులు చేయడం వల్ల చిన్న నోట్ల కొరత ఏర్పడుతుంది. అయితే దీనికి చెక్ పెట్టేందుకు ఏటీఎంల నుంచి చిన్న నోట్లను కూడా పంపిణీ చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. చిల్లర సమస్యను అధిగమించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పంకజ్ చౌదరి స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రత్యేక చిన్న విలువ డిస్పెన్సర్లు పరీక్షించబడుతున్నాయని, ఇవి ప్రజలు నేరుగా చిన్న కరెన్సీ నోట్లను విత్ డ్రా చేసుకోవడానికి సహాయపడుతుందన్నారు. ప్రజలను ఏటీఎంల నుంచి ఈ విధానంలో చిల్లర పొందగలుగుతారని పేర్కొన్నారు.

### ఎన్ని నోట్లు ఉన్నాయంటే..?

చిన్న కరెన్సీ నోట్లు ఎన్ని అందుబాటులో ఉన్నాయనే దానిపై కేంద్ర ప్రభుత్వ రాజ్యసభలో వివరాలు వెల్లడించింది. ఫిబ్రవరి 26 వరకు కేంద్ర బ్యాంకు రూ.439.4 కోట్ల విలువైన రూ.10 నోట్లు సరఫరా చేయగా.. రూ.193.7 కోట్ల రూ.20 నోట్లు, రూ.130 కోట్ల రూ.50 నోట్లు సరఫరా చేసినట్లు తెలిపింది. ఇక గత ఆర్థిక సంవత్సరంలో రూ.180 కోట్ల రూ.10 నోట్లు, రూ.150 కోట్ల రూ.20 నోట్లు సరఫరా చేయగా.. ఇక రూ.300 కోట్ల రూ.50 నోట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పంపిణీ చేసినట్లు స్పష్టం చేసింది. వివిధ విలువల కరెన్సీలకు ఉన్న డిమాండ్‌ను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్రమం తప్పకుండా సమీక్షిస్తుందని, ఎన్ని నోట్లను ముద్రించాలో సిఫార్సు చేస్తుందని పేర్కొంది.

## ఈపీఎఫ్‌వో ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే రూ.7,500కి పెరగనుందా..? కేంద్రం నిర్ణయం..!



ఈపీఎఫ్‌వో పెన్షన్ పరిమితి పెంచాలనే డిమాండ్లు తీవ్రతరం అవుతున్నాయి. ప్రస్తుతం కనీస పెన్షన్ లిమిట్ రూ.వెయ్యిగా ఉంది. అయితే దీనిని రూ.7,500కు పెంచాలనే డిమాండ్లు పెద్ద ఎత్తున వినిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పెంచుతుందని వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఇప్పటివరకు క్లారిటీ లేదు. ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ ప్రస్తుతం రూ.వెయ్యిగా ఉండగా.. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఉద్యోగ సంఘాలు కేంద్ర ప్రభుత్వంపై గత కొన్నేళ్లుగా ఈ విషయంపై ఒత్తిడి తీసుకొస్తున్నాయి. అంతేకాకుండా ఆందోళన కూడా చేపడుతూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతూనే ఉన్నాయి. ఈపీఎస్-95 పథకం కింద కనీస పెన్షన్ రూ.వెయ్యిగా 2014లో నిర్ణయించారు. అయితే గత 11 ఏళ్లుగా ఇందులో ఎలాంటి మార్పులు చేయలేదు. పెరుగుతున్న ఖర్చులు, పెరుగుతున్న ద్రవ్యల్బణం, మెడికల్ ఖర్చులను దృష్టిలో పెట్టుకుని పెన్షన్ పరిమితిని పెంచాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అందులో భాగంగా మార్చి 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమాలను చేపడుతున్నాయి. ఈ ఆందోళనల్లో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొంటున్నారు. ఈపీఎస్-95 జాతీయ ఆందోలన కమిటీ ఆధ్వర్యంలో ఈ ఆందోళనలు జరుగుతున్నాయి.

### రూ.7,500కు పెంచాలని డిమాండ్

ప్రస్తుతం ఈపీఎఫ్‌వో కనీస నెలవారీ పెన్షన్ పరిమితి రూ.వెయ్యి ఉండగా.. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల క్రమంలో రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. దాదాపు 30 నుంచి 35 సంవత్సరాలుగా లక్షలాది మంది పెన్షనర్లు ఈపీఎఫ్‌వోకు విరాళాలు అందిస్తున్నారు. ప్రస్తుతం సగటు నెలవారీ పెన్షన్ రూ.1,171గా ఉంది. అయితే తమ రోజువారీ ఖర్చులను ఈ పెన్షన్ సరిపోవడం లేదని పెన్షనర్లు డిమాండ్ చేస్తున్నారు. అనేక ప్రభుత్వ పథకాలు చందాలు కూడా లేకుండా పెన్షన్ అందిస్తున్నాయని చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పెన్షన్ రిటైర్మెంట్ అయ్యాక వృద్ధాప ఖర్చులకు సరిపోవడం లేదని వాపోతున్నారు. ప్రస్తుతం ఉన్న ద్రవ్యోల్బణంతో పోలిస్తే పెన్షన్ సొమ్ము చాలా తక్కువగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీస పెన్షన్ పరిమితి రూ.7,500కు పెంచి మెరుగైన సామాజిక భద్రత లభిస్తుందని డిమాండ్ చేస్తున్నారు.

### డూ ఆర్ డై పేరుతో నిరసన

డూ ఆర్ డై పేరుతో ఉద్యోగ సంఘాలు ఈ నిరసన చేపడుతున్నాయి. వివిధ రాష్ట్రాల్లోని పెన్షనర్లు ఈ ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అనేక రాజకీయ పార్టీల ఎంపీలు కూడా ఈ నిరసనలకు మద్దతు తెలుపుతున్నారు. ఇక పెన్షన్ పరిమితి పెంచడంతో పాటు డియర్ నెస్ అలవెన్స్, కుటుంబ పెన్షన్, పెన్షనర్ల కుటుంబసభ్యులు ఉచిత ఆరోగ్య సంరక్షణ కోసం డిమాండ్ చేస్తున్నారు. నవంబర్ 4,2022న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అర్హులైన ఉద్యోగులందరికీ అధిక పెన్షన్ ప్రయోజనాలు అందించాలని డిమాండ్ చేస్తున్నారు. 8.1 మిలియన్ల మంది పెన్షనర్లు తొమ్మిది ఏళ్లుగా పెన్షన్ లిమిట్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుంచి క్లారిటీ రావడం లేదు.

## FDI నిబంధనల్లో సడలింపు! ఇక చైనా కంపెనీలకు తలుపులు తెరిచినట్టేనా?



ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినెట్ ఖీణ× నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. 2020లో భూ సరిహద్దు దేశాల పెట్టుబడులకు తప్పనిసరి అనుమతి విధానాన్ని (ప్రెస్ నోట్-3) సడలించింది. దీనివల్ల చైనా వంటి దేశాల కంపెనీలు భారతీయ సంస్థలతో జాయింట్ వెంచర్‌లు ఏర్పాటు చేయడానికి సులభతరం అవుతుంది. IBC, కార్పొరేట్ చట్టాల్లో సవరణలకూ ఆమోదం లభించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (FDI) నిబంధనల్లో కీలక మార్పులు చేశారు. ఈ నిర్ణయంతో భారతదేశంతో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుంచి వచ్చే పెట్టుబడులకు కొంత ఉపశమనం లభించింది. ముఖ్యంగా చైనాకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి జాయింట్ వెంచర్‌ల ద్వారా వ్యాపారం చేయడానికి మార్గం సుగమమైంది. 2020లో కోవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రెస్ నోట్-3 అనే విధానాన్ని అమలు చేసింది. దీని ప్రకారం భారత్‌తో భూ సరిహద్దు పంచుకునే దేశాల నుండి వచ్చే పెట్టుబడులకు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతి అవసరం. దీనిని అవకాశవాద టేకోవర్లు లేదా భారతీయ కంపెనీలను విదేశీ సంస్థలు ఆక్రమించకుండా నిరోధించడానికి తీసుకువచ్చారు. అయితే ఇప్పుడు కేంద్రం ఆ నిబంధనల్లో కొంత సడలింపు ఇచ్చింది. దీని వల్ల చైనా సహా సరిహద్దు దేశాలకు చెందిన కంపెనీలు భారతీయ సంస్థలతో కలిసి పెట్టుబడులు పెట్టడానికి సులభతరం అవుతుంది. ఇప్పటికే కొన్ని భారతీయ కంపెనీలు చైనా సంస్థలతో జాయింట్ వెంచర్‌ల కోసం ఎదురుచూస్తున్నాయి.

### IBC, కార్పొరేట్ చట్టాల్లో మార్పులు

ఈ సమావేశంలో ప్రభుత్వం ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ కోడ్‌కు సంబంధించిన సవరణలకూ ఆమోదం తెలిపింది. 2025లో తీసుకురాబోయే సవరణల ద్వారా దివాలా ప్రక్రియను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే కార్పొరేట్ చట్టాల సవరణ బిల్లుకూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం చైనా భారత్‌కు రెండవ అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2024-25లో భారత్ నుంచి చైనాకు ఎగుమతులు 14.25 బిలియన్ డాలర్లు కాగా, 2023-24లో ఇది 16.66 బిలియన్ డాలర్లుగా ఉంది. మరోవైపు చైనా నుంచి దిగుమతులు 113.45 బిలియన్ డాలర్లకు పెరిగాయి. దీంతో రెండు దేశాల మధ్య వాణిజ్య లోటు కూడా పెరిగింది. 2023-24లో ఇది సుమారు 85 బిలియన్ డాలర్లు ఉండగా, 2024-25లో 99.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో భారత్ చైనాకు ఎగుమతులు 15.88 బిలియన్ డాలర్లు, దిగుమతులు 108.18 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి.

## తెలుగు రాష్ట్రాలకు మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్.. రేపే ప్రారంభం.. రూట్, టైమింగ్స్ ఇవే..



తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఏపీ, తెలంగాణకు రైల్వేశాఖ మరో అమృత్ భారత్ రైలు ప్రకటించింది. ఇది తమిళనాడు నుంచి కేరళ మీదుగా ఏపీ, తెలంగాణకు సర్వీసులు అందించనుంది. ఈ నెల 11వ తేదీన దీనిని ప్రారంభించనున్నారు. ఈ మేరకు ప్రకటన వచ్చింది. తెలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు తీపికబురు. ఈ మేరకు రైల్వేశాఖ శుభవార్త అందించింది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో అనేక అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు సర్వీసులు అందిస్తుండగా.. మరో రైలు సామాన్య ప్రయాణికుల కోసం ప్రవేశపెట్టేందుకు రెడీ అయింది. ఈ మేరకు రైలు ప్రారంభానికి ముహూర్తం కూడా ఫిక్స్ అయింది. ఈ కొత్త అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను మార్చి 11వ తేదీన ప్రారంభించనున్నట్లు రైల్వేశాఖ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. అలాగే ఈ రైళ్ల టైమ్ షెడ్యూల్స్, ఏయే స్టేషన్లలో ఆగుతుంది? అనే వివరాలను కూడా ప్రకటించింది. వాటి వివరాలు ఏంటో ఒకసారి చూద్దాం.

**ఈ ప్రాంతాల మధ్య సర్వీసులు**

నాగర్ కోయిల్-చర్లపల్లి-నాగర్ కోయల్ మధ్య కొత్త అమృత్ భారత్ రైలు ప్రారంభించేందుకు రైల్వే బోర్డు అనుమతులు మంజూరు చేసినట్లు మార్చి 10వ తేదీన దక్షిణ మధ్య రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. తమిళనాడులోని నాగర్ కోయిల్, హైదరాబాద్‌లోని చర్లపల్లి మధ్య ఈ రైలు సర్వీసులు అందించనుంది. బుధవారం ఈ రైలు ప్రారంభం కానుంది. నాగర్ కోయిల్-చర్లపల్లి(06357) రైలు బుధవారం 17.30 గంటలు నాగర్ కోయిల్ నుంచి బయల్దేరుతుంది. వల్లియూర్ స్టేషన్‌కు 18.20, తిరుణెవల్లికి రూ.19.35, కొవిల్ పట్టికి 20.33, సాతూర్‌కు 20.53కు, విరుదునగర్‌కు 21.53 గంటలకు, మధురైకు 22.40కు, దుండిగల్‌కు 23.43కు, తిరుచాచిపల్లి 01.40, తంజావూర్ 02.43, పాపనాశనంకు 03.05 గంటలకు, కుంభకోణంకు 03.18కు, చిదంబరంకు 5 గంటలు, విల్లుపురం జంక్షన్‌కు 06.55 గంటలకు, చెన్నై ఎగ్మోర్‌కు 09.55కు, సుళ్లూరుపేటకు 11.48కు, నెల్లూరుకు 13.18కు, ఒంగోలుకు 14.48కు, చీరాలకు 15.20కు, బాపట్లకు 15.35కు, తెనాలికి 16.48 గంటలకు చేరుకుంటుంది.

**నాలుగు రాష్ట్రాలకు కనెక్టివిటీ**

ఇక గుంటూరుకు 17.40 గంటలకు, సత్తెనపల్లికి 18.59 గంటలకు, మిర్యాలగూడకు 20.59 గంటలకు, నల్లగొండకు 21.29 గంటలకు చేరుకోనుంది. ఇక చర్లపల్లికి 23.45 గంటలకు చేరుకుంటుందని రైల్వేశాఖ తన ప్రకటనలో తెలిపింది. ఈ రైలు తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాలను కవర్ చేస్తోంది. దీంతో నాలుగు రాష్ట్రాల రైల్వే ప్రయాణికులకు ప్రయోజనం కలగనుంది. ఇందులో నాన్ ఏసీ స్లీపర్, జనరల్ క్లాసులు అందుబాటులో ఉంటాయి. సదూర ప్రాంతాలకు వెళ్లేవారికి ఇది సేవలు అందించనుంది. తక్కువ ధరతో వీటిల్లో ప్రయాణం చేయవచ్చు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి రెండు అమృత్ భారత్ రైళ్లు ప్రయాణం చేస్తున్నాయి. ఇది మూడో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌గా చెప్పవచ్చు. అటు త్వరలో చర్లపల్లి-కామాఖ్య మధ్య మరో అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే రైల్వేశాఖ నుంచి ప్రకటన రాగా.. త్వరలోనే ప్రారంభించనున్నారని తెలుస్తోంది.

## కోడిగుడ్డు పెంకులతో ఇన్ని లాభాలా తెలిస్తే అస్సలు పడేయరు!

**కోడి గుడ్డు పొట్టును తింటారు అంటే మీరు నమ్ముతారు. అస్సలూ నమ్మరని మాకు తెలుసు. కానీ ఇక్కడ చెప్పబోయే విషయాలు తెలుసుకున్నాక.. మీకు తెలియకుండానే మీరు కోడి గుడ్డు పొట్టును తింటున్నారనే విషయం మీకు అర్ధమవుతుంది. అవును చాలా మంది వేస్ట్‌గా పడేసి కోడి గుడ్డు పొట్టు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయట. అవేంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం.**



ఆకుకూరలు, పండ్లు, పండ్ల రసాలు, డ్రై ఫ్రూట్స్, డ్రై నట్స్ వంటివి సూక్ష్మ పోషకాలకు ఎలాగైతే మన ఆరోగ్యానికి ప్రయోజనాలను అందిస్తాయో.. కోడిగుడ్డు పెంకుల కూడా అలానే అందిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అవును కోడిగుడ్డు లోపలి పదార్థం కంటే పెంకులలో 27 రకాల ఖనిజాలు అధికంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఫార్మాస్యూటికల్ క్యాల్షియం టాబ్లెట్లలో ఉండే లైమ్‌స్టోన్ లేదా డోలమైట్ కంటే, శుభ్రం చేసి, ఎండబెట్టి పొడి చేసిన కోడిగుడ్డు పెంకులో శరీరానికి అవసరమైన క్యాల్షియం ఉంటుందంటున్నారు. ఈ శుభ్రం చేసిన పొడిని 1/4 టీస్పూన్ చొప్పున ఫ్రూట్ జ్యూస్‌లో లేదా సాంబార్‌లో కలుపుకొని రోజుకు ఒకటి నుండి మూడు సార్లు తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన క్యాల్షియం అందుతుందని ఆయన సూచించారు.

కోడి గుడ్డు పొట్టు వల్ల కలిగే ప్రయోజనాలు కాల్షియం సప్లిమెంట్ చాలా మంది కోడి గుడ్డు పెంకులను మంచివి కాదని పాడేస్తూ ఉంటారు. కానీ దీనిని ఎండబెట్టి శుభ్రం చేసి, పొడిగా చేసి ఉపయోగించడం వల్ల ఇది కాల్షియం సప్లిమెంట్‌గా పనిచేస్తుందని చాలా మందికి తెలియదు. నిపుణుల ప్రకారం కేవలం సగం గుడ్డు పెంకు పొడి ఒక యువకుడికి శరీరానికి అవసరమైన 1,000 ఎమ్జి రోజువారీ కాల్షియం లభిస్తుంది. ఎముకల బలం కోడిగుడ్డు పెంకులో ఉండే పోషాలు ఆస్టియోపోరోసిస్, వంటి సమస్యలను తగ్గించి, ఎముకల సాంద్రతను పెంచడానికి ఎంతగానో సహాయపడుతాయట.

పళ్ల సంరక్షణ కోడిగుడ్డు పెంకులు మన పంటి ఆరోగ్యానికి కూడా ఎంతగానో ఉపయోగపడుతాయట. దీనిలోని ఉండే ఖనిజాలు దంతాల ఎనామెల్‌ను బలోపేతం చేయడంలో ఎంతో అద్భుతంగా పనిచేస్తాయట. మొక్కలు ,వ్యవసాయానికి గుడ్డు పెంకులలో కాల్షియంతో పాటు మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటిని పొడి చేసి మొక్కల మొదళ్లలో వేయడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా త్వరగా పెరుగుతాయి. అలాగే ఇవి నేలలోని ఆమ్ల గుణాన్ని తగ్గించి, మట్టిలో సారాన్ని పెంచుతాయి, పెంకుల పొడిని మొక్కల చుట్టూ చల్లడం ద్వారా నత్తలు, ఇతర కీటకాలు మొక్కల దగ్గరికి రాకుండా చేస్తాయి.

జాగ్రత్తలు:

ప్రయోజనాలు ఉన్నాయి కదా అని పెంకులను ఎలా పడితే అలా ఉపయోగించడం ప్రమాదం. పెంకులను నేరుగా ఉపయోగించకుండా వాటిపై ఉండే సాల్మొనెల్లా వంటి బ్యాక్టీరియాను తొలగించడానికి వాటిని కనీసం 10 నిమిషాల పాటు బాగా ఉడకబెట్టి, ఆ తర్వాత ఎండబెట్టి పొడి చేసుకోవాలి. అప్పుడే వీటిని ఉపయోగించాలి. ఒక వేళ మీరు దీనిని ఆహారంలో సప్లిమెంట్‌గా తీసుకుంటే కచ్చితంగా ముందు వైద్యులను సంప్రదించండి.

## బీపీకంట్రోల్లో ఉండాలా - ఈ టిప్స్ పాటిస్తే సహజంగానే అదుపులో!

**అధిక రక్తపోటు నియంత్రణలో ఉండాలా - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న నిపుణులు!**



హైపర్‌టెన్షన్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి. ప్రస్తుతం దీనివల్ల ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు శారీరక శ్రమలేకపోవడం, ఉప్పు అధికంగా తీసుకోవడం, ఒబెసిటీ, నిద్రలేమి, ఒత్తిడి వంటివి ప్రధాన కారకాలుగా చెప్పుకోవచ్చు. దీనివల్ల గుండె సంబంధ వ్యాధులు, కిడ్నీ సమస్యలు వంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడే అవకాశము లేకపోలేదు. కాబట్టి, ఎప్పటికప్పుడు బీపీ చెక్ చేయించుకుంటూ, డాక్టర్ సలహాలు పాటిస్తే అదుపులో ఉంచుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

ఒకే సమయానికి పడుకోవడం, లేవడం :

ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనడం అలవాటు చేసుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు. సరైన నిద్ర నియమావళిని పాటించని వారితో పోలిస్తే, ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రించి, మేల్కొనే వారిలో బీపీ అదుపులో ఉండే అవకాశం ఎక్కువగా ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రశాంతమైన నిద్ర కోసం అనుకూలమైన వాతావరణం ఏర్పరచుకోవడం, గది ఉష్ణోగ్రత చల్లగా ఉండేలా చూసుకోవాలంటున్నారు నిపుణులు. అలాగే, నిద్రపోయే ముందు గది వెలుతురు తగ్గించుకోవడం, మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

డాష్ డైట్ :

ఆరోగ్యకరమైన ఆహారం బీపీ నియంత్రణలో ఉంచుకునేందుకు సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు. డాష్ ఆహారం అధిక రక్తపోటు కోసం ఉత్తమ ఆహారంగా పేరు పొందిందని అధ్యయనం పేర్కొంది. డాష్ డైట్ ప్రధానంగా ఉప్పు, చక్కెర, అధిక కొవ్వు ఉన్న పాల పదార్థాలు, నూనె వస్తువులను తగ్గించడంపై దృష్టి పెడుతుందంటున్నారు నిపుణులు. ఈ డైట్ లో పండ్లు, చేపలు, తక్కువ కొవ్వు లేదా కొవ్వు లేని పాల పదార్థాలు, తృణధాన్యాలు, కూరగాయలు, పప్పుధాన్యాలు వంటివి ఉంటాయని చెబుతున్నారు.

క్రమం తప్పకుండా వ్యాయామం :

వారానికి కనీసం 150 నిమిషాల పాటు మధ్యస్థ స్థాయి శారీరక శ్రమ చేయాలంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో చురుకైన నడక, జాగింగ్, సైక్లింగ్, యోగా, వెయిట్ లిఫ్టింగ్ లేదా మీకు ఆసక్తి ఉన్న ఏదైనా కార్యాచరణను ఎంచుకోవచ్చని సూచిస్తున్నారు. తద్వారా, శారీరకంగా చురుకుగా ఉండటంతో పాటు బీపీ నియంత్రణలో ఉంటుందని చెబుతున్నారు. అంతేకాదు, అదనపు శక్తి లభిస్తుందని, మానసిక స్థితి మెరుగుపడుతుందని, గుండె సంబంధిత వ్యాధుల ముప్పు తగ్గుతాయని పేర్కొంటున్నారు. క్రమం తప్పకుండా ఏరోబిక్ వ్యాయామం చేయడం వల్ల అధిక రక్తపోటు 5 నుంచి 8 ఎఎ ఎమ్జి వరకు తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది.

ఒత్తిడి :

దీర్ఘకాలిక ఒత్తిడి.. నిద్రలేమి, అధిక రక్తపోటు, గుండెపోటు లేదా స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుందని జవత్‌వతీ అధ్యయనం పేర్కొంది. ఈ క్రమంలో ప్రతిరోజూ వ్యాయామం, ధ్యానం, యోగ, 7 గంటలు నిద్రపోవడం, నచ్చిన పనులు చేయడం వల్ల ఒత్తిడిని జయించవచ్చంటున్నారు నిపుణులు.

టైంకి మందులు వేసుకోవడం :

జీవనశైలి మార్పులు మందులకు ప్రత్యామ్నాయం కాదంటున్నారు నిపుణులు. బీపీని నియంత్రణలో ఉంచుకోవడానికి డాక్టర్ ఇచ్చిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొంటున్నారు. అలాగే, తరచు బీపీ పరీక్షించుకోవడం, డాక్టర్ సూచించిన విధంగా మందులను క్రమం తప్పకుండా వాడాలని పేర్కొంటున్నారు.

ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.ం

## ఆక్యుపంక్చర్ థెరపీతో మధుమేహానికి చెక్ పెట్టవచ్చా..

## తాజా పరిశోధనలు ఏం చెబుతున్నాయి..

సాక్షి లైఫ్ :

చిన్నాపెద్దా తేడా లేకుండా ఈ రోజుల్లో ప్రతి ఒక్కరినీ వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో మధుమేహం (డయాబెటిస్) ముందు వరుసలో ఉంది. రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవడానికి చాలా మంది మందులు, ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటున్నారు. అయితే, ఆధునిక చికిత్సలతో పాటు 'ఆక్యుపంక్చర్' వంటి ప్రత్యామ్నాయ వైద్య విధానాలు మధుమేహ నియంత్రణలో సహాయపడతాయా అనే ప్రశ్న చాలామందిలో ఉంది. దీనిపై తాజా పరిశోధనా ఫలితాలు ఏం చెబుతున్నాయో తెలుసుకుందాం..

పరిశోధనల్లో..

టైప్ 2 డయాబెటిస్ నిర్వహణలో ఆక్యుపంక్చర్ థెరపీ సానుకూల ప్రభావాన్ని చూపుతుందని అనేక అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఆక్యుపంక్చర్ ద్వారా గ్లూకోజ్ స్థాయిల మెరుగు పరుచవచ్చు. శరీరంలోని నిర్దిష్ట పాయింట్ల వద్ద సన్నని సూదులను గుచ్చడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు మెరుగవుతున్నట్లు కొన్ని అధ్యయనాలలో తేలింది.

## మెనోపాజ్ తర్వాత 'క్యాన్సర్ ముప్పు'! - స్క్రీనింగ్ తప్పనిసరంటున్న నిపుణులు!

**మహిళల్లో 40 దాటిన తర్వాత "మెనోపాజ్ " - ఈ దశలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచన!**



మెనోపాజ్ అనేది ప్రతి మహిళ జీవితంలో ఒక సహజమైన దశ. సాధారణంగా 45 నుంచి 55 ఏళ్ల మధ్య వచ్చే ఈ దశలో వేడి ఆవిర్లు, రాత్రిపూట చెమటలు, క్రమం లేని పీరియడ్స్, యోని పొడిబారడం, నిద్ర సమస్యలు, మానసిక స్థితిలో మార్పులు, మతిమరుపు వంటి లక్షణాలు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా, హార్మోన్ల మార్పుల వల్ల ఎముకల సాంద్రత తగ్గడం, కొలెస్ట్రాల్ పెరగడం వల్ల గుండె సంబంధిత వ్యాధుల ముప్పు పెరుగుతుందంటున్నారు. కేవలం ఇవి మాత్రమే కాకుండా మెనోపాజ్ తర్వాత క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో మెనోపాజ్ దశలో ఎలాంటి క్యాన్సర్లు వచ్చే అవకాశం ఉందో ఇప్పుడు తెలుసుకుందాం!

మెనోపాజ్ తర్వాత క్యాన్సర్ ముప్పు :

వయస్సు పెరగడం, హార్మోన్ల మార్పుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ దశలో శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్ల స్థాయిలు గణనీయంగా తగ్గిపోతాయంటున్నారు. ఈ హార్మోన్ల మార్పులు కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును ప్రభావితం చేస్తాయని, ముఖ్యంగా రొమ్ము , గర్భాశయ లోపలి పొర, అండాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. అదే సమయంలో, వయసు పెరగడం అనేది క్యాన్సర్‌కు ఒక బలమైన ప్రమాద కారకమంటున్నారు. ఎందుకంటే, వయసుతో పాటు దెబ్బతిన్న కణాలను బాగుచేసుకునే సామర్థ్యం శరీరంలో క్రమంగా తగ్గుతుందని తెలియజేస్తున్నారు. రుతువిరతి అండాశయ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనం పేర్కొంది.

గమనించవలసిన సాధారణ క్యాన్సర్లు : రొమ్ము క్యాన్సర్ మెనోపాజ్ తర్వాత మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో ఇది అత్యంత సాధారణమైనది. కుటుంబ చరిత్ర, అధిక బరువు, మద్యపానం, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాల వల్ల దీని ముప్పు పెరుగుతుందంటున్నారు నిపుణులు.

గర్భాశయ క్యాన్సర్ :

మెనోపాజ్ తర్వాత ఇది కూడా తరచుగా కనిపిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా, అధిక బరువు ఉన్నవారిలో లేదా డయాబెటిస్ వంటి సమస్యలు ఉన్న మహిళల్లో ఈ క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలియజేస్తున్నారు. ముందస్తు రుతువిరతి (45 ఏళ్లలోపు) గర్భాశయ, అండాశయ, గర్భాశయ క్యాన్సర్ ప్రమాదాలను గణనీయంగా పెంచుతుందని అధ్యయనం పేర్కొంది.

పేగు క్యాన్సర్ :

వయసు పెరిగే కొద్దీ పేగు క్యాన్సర్ వచ్చే ముప్పు పెరుగుతుందట. అందుకే వయస్సు మళ్లిన వారు క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

జీవనశైలికి సంబంధించిన అంశాలు :

రుతుక్రమం ఆగిపోయిన తర్వాత బరువు పెరగడం వల్ల క్యాన్సర్ ప్రమాదం పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఎందుకంటే, కొవ్వు కణజాలం తక్కువ మొత్తంలో ఈస్ట్రోజెన్‌ను ఉత్పత్తి చేస్తుందని చెబుతున్నారు. ఈ క్రమంలో తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలతో కూడిన ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే, క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గించడానికి మద్యపానాన్ని పరిమితం చేయడం, ధూమపానం మానేయడం మేలంటున్నారు.

స్క్రీనింగ్, హెచ్చరిక సంకేతాలు :

రొమ్ము క్యాన్సర్ , పేగు క్యాన్సర్ కోసం చేసే స్క్రీనింగ్ పరీక్షలు ప్రాణాలను కాపాడతాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో కనిపించే హెచ్చరిక సంకేతాలను ఎప్పుడూ విస్మరించవద్దంటున్నారు నిపుణులు. ముఖ్యంగా మెనోపాజ్ తర్వాత అసాధారణంగా యోని నుంచి రక్తస్రావం కావడం, ఆహారపు అలవాట్లలో మార్పులు లేకపోయినా కడుపు ఉబ్బరంగా ఉండటం, నిరంతరం అజీర్తి సమస్యలు వేధించడం లేదా ఆకస్మికంగా బరువు పెరగడం లేదా తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

ఆరోగ్యంపై నియంత్రణ కలిగి ఉండటం :

కుటుంబ నేపథ్యం కారణంగా క్యాన్సర్ వస్తుందని కచ్చితంగా చెప్పలేమంటున్నారు నిపుణులు. శరీరం ఆరోగ్యం గురించి అవగాహన పెంచుకోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించడం, వైద్యులతో సంప్రదించడం ద్వారా మహిళలు క్యాన్సర్ ప్రమాదాలను తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ఖరీదైన మేకప్ కిట్స్ వద్దు.. ఈ సింపుల్ టిప్స్‌తో ఇంట్లోనే అందాన్ని పెంచుకోండి!

**ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన, మెరిసే చర్మాన్ని కోరుకుంటారు. ఇందుకోసం చాలా మంది ఖరీదైన క్రీములు లేదా బ్యూటీ ప్రొడక్ట్స్ వాడుతారు. కానీ మన వంటగదిలోని దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించి ఇంట్లోనే ఫేస్ ప్యాక్‌లు,బ్యూటీ క్రీమ్‌లు తయారు చేసుకోవచ్చని, మెరిసే చర్మాన్ని పొందవచ్చని చాలా మందికి తెలియదు. కాబట్టి ఇంట్లోనే తయారు చేసుకునే ఫేస్ ప్యాక్‌లతో అందమైన చర్మాన్ని ఎలా పొందాలో తెలుసుకుందాం.**



మన ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించే మనం ఈజీగా ఉబ్టాన్ పౌడర్‌ను తయారు చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తయారు చేయబడిన ఉబ్టాన్, డెడ్ స్కిన్‌ను తొలగించి దానికి పోషణను అందిస్తుంది. అలాగే సహజమైన మెరుపును తెస్తుంది. కాబట్టి ఇక్కడ, మీరు ఇంట్లో తయారు చేసుకోగల ఐదు సులభమైన ఐౕ ఉబ్టాన్ ప్యాక్‌ల గురించి తెలుసుకుందాం. మన ఇంట్లో దొరికే కొన్ని పదార్థాలను ఉపయోగించే మనం ఈజీగా ఉబ్టాన్ పౌడర్‌ను తయారు చేసుకోవచ్చు. సహజ పదార్థాలతో తయారు చేయబడిన ఉబ్టాన్, డెడ్ స్కిన్‌ను తొలగించి దానికి పోషణను అందిస్తుంది. అలాగే సహజమైన మెరుపును తెస్తుంది. కాబట్టి ఇక్కడ, మీరు ఇంట్లో తయారు చేసుకోగల ఐదు సులభమైన ఉబ్టాన్ ప్యాక్‌ల గురించి తెలుసుకుందాం.

పసుపు, పెరుగు పేస్ట్ పేస్ ప్యాక్ :

పసుపులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్ తయారు చేసేందుకు 1 టీస్పూన్ పసుపును 2 టీస్పూన్ల పెరుగుతో కలిపి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ మీ చర్మపు రంగును ప్రకాశవంతం చేయడానికి, దాని మెరుపును నిర్వహించడానికి సహాయపడుతుంది.

పసుపు, పెరుగు పేస్ట్ పేస్ ప్యాక్ :

పసుపులోని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ తగ్గించడంలో సహాయపడతాయి. పసుపు, పెరుగు ఫేస్ ప్యాక్ తయారు చేసేందుకు 1 టీస్పూన్ పసుపును 2 టీస్పూన్ల పెరుగుతో కలిపి పేస్ట్ లా చేయండి. ఈ పేస్ట్ ను మీ ముఖానికి అప్లై చేసి 15-20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ మీ చర్మపు రంగును ప్రకాశవంతం చేయడానికి, దాని మెరుపును నిర్వహించడానికి సహాయపడుతుంది.

గంధం, పాల ఫేస్ ప్యాక్:

గంధం చర్మాన్ని ఉపశమనం చేస్తుంది, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. గంధం, పాల స్క్రబ్ చేయడానికి, 1 టీస్పూన్ గంధపు పొడిని పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత కడిగేయండి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది, రిఫ్రెష్ చేస్తుంది. గంధం, పాల ఫేస్ ప్యాక్: గంధం చర్మాన్ని ఉపశమనం చేస్తుంది, మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. గంధం, పాల స్క్రబ్ చేయడానికి, 1 టీస్పూన్ గంధపు పొడిని పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖానికి అప్లై చేసి, ఆరిన తర్వాత కడిగేయండి. ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది, రిఫ్రెష్ చేస్తుంది.

శనగపిండి, పాల ఫేస్ ప్యాక్:

శనగపిండిని చర్మ సంరక్షణలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. శనగపిండి, పాల ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి, 2 టీస్పూన్ల శనగపిండిని కొద్దిగా పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖం, మెడకు అప్లై చేసి, ఆరనివ్వండి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది, తేలికపాటి ఎక్స్‌ఫోలియేషన్‌ను అందిస్తుంది. అలాగే ముఖం తాజాగా, ప్రకాశవంతంగా ఉంటుంది.

శనగపిండి, పాల ఫేస్ ప్యాక్:

శనగపిండిని చర్మ సంరక్షణలో శతాబ్దాలుగా ఉపయోగిస్తున్నారు. శనగపిండి, పాల ఫేస్ ప్యాక్ తయారు చేయడానికి, 2 టీస్పూన్ల శనగపిండిని కొద్దిగా పాలతో కలిపి పేస్ట్ లా చేయండి. ముఖం, మెడకు అప్లై చేసి, ఆరనివ్వండి, తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ స్క్రబ్ చనిపోయిన చర్మ కణాలను తొలగించడంలో సహాయపడుతుంది, తేలికపాటి ఎక్స్‌ఫోలియేషన్‌ను అందిస్తుంది. అలాగే ముఖం తాజాగా, ప్రకాశవంతంగా ఉంటుంది.

కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్:

కుంకుమ పువ్వు చర్మానికి మెరుపును తీసుకురావడానికి సహాయపడుతుంది. కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ స్క్రబ్ చేయడానికి, కొన్ని కుంకుమపువ్వులను రోజ్ వాటర్‌లో రాత్రంతా నానబెట్టండి. ఉదయం, వాటిని బాగా మెత్తగా చేసి, 1 టీస్పూన్ శనగపిండితో కలపండి. ఈ స్క్రబ్‌ను అప్లై చేయడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండి, సహజమైన మెరుపును ఇస్తుంది పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించట్లేదు)

కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ ఫేస్ ప్యాక్:

కుంకుమ పువ్వు చర్మానికి మెరుపును తీసుకురావడానికి సహాయపడుతుంది. కుంకుమ పువ్వు, రోజ్ వాటర్ స్క్రబ్ చేయడానికి, కొన్ని కుంకుమపువ్వులను రోజ్ వాటర్‌లో రాత్రంతా నానబెట్టండి. ఉదయం, వాటిని బాగా మెత్తగా చేసి, 1 టీస్పూన్ శనగపిండితో కలపండి. ఈ స్క్రబ్‌ను అప్లై చేయడం వల్ల చర్మం హైడ్రేట్ గా ఉండి, సహజమైన మెరుపును ఇస్తుంది.( చీశీవ: పైన పేర్కొన్న అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే అందించబడినవి. వీటిని టీవీ9 ధృవీకరించట్లేదు)

## వెన్నునొప్పితో 'వినికిడి'కీ ముప్పే.. మెదడులో వింత మార్పులను గుర్తించిన శాస్త్రవేత్తలు..



సాక్షి లైఫ్ :

దీర్ఘకాలిక వెన్నునొప్పి అంటే కేవలం వెన్నుపూసకో లేదా కండరాలకో సంబంధించిన సమస్య అని మనం అనుకుంటాం. కానీ, ఈ నొప్పి బాధితుల మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని, వారిని శబ్దాల పట్ల అత్యంత సున్నితంగా మారుస్తుందని తాజా పరిశోధనలో తేలింది. సాధారణ వ్యక్తులతో పోలిస్తే, వెన్నునొప్పి బాధితులు రోజువారీ శబ్దాలను చాలా కర్కశంగా, భరించలేనంత ధాటిగా వింటారని యూనివర్సిటీ ఆఫ్ కొలరాడో అన్షుట్జ్ పరిశోధకులు గుర్తించారు. 'అన్నల్స్ ఆఫ్ న్యూరాలజీ' జర్నల్‌లో ఈ ఆసక్తికర అంశాలు ప్రచురితమయ్యాయి. ఇది కూడా చదవండి..డిప్రెషన్ ఉన్న వారిలో ఎలాంటి మార్పులు కనిపిస్తాయి.. ఇది కూడా చదవండి.. నెయ్యి వేడి నీటిలో కలిపి తాగితే ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా.. ఇది కూడా చదవండి. జీవ గడియారాన్ని వెనక్కి తిప్పే శాస్త్రీయ మార్గాలు..

శబ్దాల తీవ్రత పెరగడానికి కారణమేంటి..

పరిశోధకులు 142 మంది వెన్నునొప్పి బాధితులను, 51 మంది ఆరోగ్యవంతులను పరిశీలించారు. వీరికి ఎంఆర్ఐ స్కాన్ చేస్తూ రకరకాల శబ్దాలను వినిపించారు. ఈ క్రమంలో వెన్నునొప్పి బాధితుల మెదడులోని ఆడిటరీ కార్టెక్స్ అంటే శబ్దాలను గ్రహించే భాగం, ఇన్సులా అంటే భావోద్వేగాలను నియంత్రించే భాగం అతిగా స్పందిస్తున్నట్లు శాస్త్రవేత్తలు కనుగొన్నారు. అదే సమయంలో, ఉద్వేగాలను శాంతపరిచే ప్రీఫ్రంటల్ కార్టెక్స్ పనితీరు మందగించినట్లు తేలింది. దీర్ఘకాలిక వెన్నునొప్పి ఉన్నవారిలో మెదడు కేవలం వెన్ను నుంచి వచ్చే సంకేతాలనే కాకుండా, శబ్దాలను కూడా అతిగా విశ్లేషిస్తుంది. అంటే మెదడులో ఒక రకమైన 'వాల్యూమ్' పెరిగిపోతోందని అసిస్టెంట్ ప్రొఫెసర్ యోని అషర్ వివరించారు.

చికిత్స..

ఈ సున్నితత్వం శాశ్వతం కాదని, దీనికి పెయిన్ రీప్రాసెసింగ్ థెరపీ అద్భుతంగా పనిచేస్తుందని పరిశోధనలో వెల్లడైంది. పి.ఆర్.టి .ఇది ఒక మానసిక చికిత్స. నొప్పి అనేది కేవలం శారీరక గాయం వల్ల మాత్రమే కాకుండా, మెదడులో జరుగుతున్న మార్పుల వల్ల కూడా వస్తుందని బాధితులకు వివరిస్తారు. ఈ చికిత్స పొందిన వారిలో మూడింట రెండు వంతుల మంది నొప్పి నుంచి పూర్తిగా విముక్తి పొందడమే కాకుండా, శబ్దాల పట్ల వారిలో ఉన్న అతి సున్నితత్వం కూడా తగ్గింది.

కొంతమంది పుట్టుకతోనే..

కొంతమంది పుట్టుకతోనే శబ్దాలు, వెలుతురు పట్ల అతిగా స్పందిస్తుంటారు. ఇలాంటి వారు భవిష్యత్తులో వెన్నునొప్పి లేదా ఇతర దీర్ఘకాలిక నొప్పుల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కేవలం శబ్దాలే కాకుండా.. వాసన, రుచి వంటి ఇతర జ్ఞానేంద్రియాలపై కూడా ఈ ప్రభావం ఉంటుందా అనే కోణంలో తదుపరి పరిశోధనలు కొనసాగుతున్నాయి. వెన్నునొప్పిని కేవలం శారీరక సమస్యగా చూడకుండా, మెదడులోని మార్పులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఈ అధ్యయనం సూచిస్తోంది. సరైన థెరపీ ద్వారా మెదడును తిరిగి మునుపటి స్థితికి తీసుకురావచ్చని నిపుణులు చెబుతున్నారు. ఇది కూడా చదవండి.. : బరువు తగ్గడం కోసం 'ఫేక్ ఫాస్టింగ్' ఉపయోగపడుతుందా.. ఇది కూడా చదవండి..ఒత్తిడి, ఆందోళనను తగ్గించడానికి బెస్ట్ ఫుడ్ ఏది.. ఇది కూడా చదవండి..ప్లేట్‌లెట్ కౌంట్ ను ఎలా పెంచుకోవచ్చు.. గమనిక: ఇది కేవలం సమాచారంగా మాత్రమే భావించండి.. ఈ సమాచారం ఆధారంగా ఆరోగ్య సమస్యలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకోవద్దు. అందుకోసం వైద్య నిపుణులను సంప్రదించండి.



# బెర్రీ కోకలో పిసీ వీపందం చూడు



ఇక్కడ గ్లోబల్ ఐకాన్ ప్రియాంక చోప్రా ఫోజ్ చూశాక ఫ్యాన్స్ ఇలా కామెంట్ చేస్తున్నారు. ప్రియాంక చోప్రా బెర్రీ రెడ్ చీరలో షో స్టాపర్ గా నిలిచింది. అయితే ఈ గెటప్ తో ఎక్కడ మెరిసింది? అని ప్రశ్నిస్తే.. తన సోదరుడు సిద్ధార్థ్ పెళ్లికి అటెండయిన పీసీ ఇలా వేడుక ఆద్యంతం సెంటరాఫ్ ఎట్రాక్షన్ గా నిలిచారు. ఈ వేడుకకు భారీగా సినీసెలబ్రిటీలు అటెండయ్యారు. దేశీ గర్ల్ ప్రియాంక చోప్రా జోనాస్ కి ఈ కస్టమ్ మేడ్ డిజైనర్ డ్రెస్ ని ఎవరు రూపొందించారు? అంటే ది గ్రేట్ మనీష్ మల్హోత్రా అని కూడా చెబుతున్నారు. ఆమె స్టైలిస్ట్ అమీ పటేల్ ఇన్‌స్టాలో - పీసీలీషియస్ బెర్రీలిషియస్ - అని రాసింది. నీష్ డిజైనర్ లుక్ సౌందర్యాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. బోల్డ్ అండ్ బెర్రీలీషియస్ కస్టమ్ మేడ్ చీర అదే రంగులో 3%ణ% ఎంబ్రాయిడరీ బ్లౌజ్‌తో పీసీ ఎంతో ఆకర్షణీయంగా కనిపించింది. ఈ చీర కూడా 3%ణ% ఎంబ్రాయిడరీ టోన్‌ను కలిగి ఉంది. ప్రియాంక తన సోదరుడు సిద్ధార్థ్ చోప్రా వివాహ వేడుకల కోసం ఈ చీరను ప్రత్యేకంగా డిజైన్ చేయించారని సమాచారం. ఆ ఒక్క లుక్కుతో పెళ్లిలో అహూతులను పీసీ కిల్ చేసింది. బెర్రీ చీరలో రియల్ స్టన్నర్ గా మెరిసిపోయింది. ప్రియాంక ధరించిన ఆభరణాలు అంతే ఖరీదైనవి. ఆకర్షణీయమైనవి.. చోకర్ -ముత్యాలు, కెంపులు -వజ్రాలతో అలంకరించిన లేయర్డ్ నెక్లెస్, డైమండ్ బ్రాస్‌లెట్‌తో కూడిన బల్గారి ఆభరణాలతో తన రూపాన్ని మరింత మెరుగుపరిచింది. రీగల్ సెట్ లో ప్రియాంక దేశీ గ్లామ్ లుక్ హీట్ పెంచింది. 2024లో మరో అద్భుతమైన మూవ్ మెంట్ ఇది అంటూ అభిమానులు ప్రశంసిస్తున్నారు. సెలబ్రిటీ స్టైలిస్ట్ అమీ పటేల్‌కు ప్రియాంక వైబ్‌ని ఎలా సెలబ్రేట్ చేయాలో సూపర్బ్ గా తెలుసు! అని కూడా కితాబిచ్చేస్తున్నారు. సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఫ్లోరియన్ హురెల్ రూపొందించిన రెట్రో హై మెస్సీ బన్ హెయిర్ స్టైల్ ప్రియాంక లుక్ కి మరో అదనపు ఆకర్షణ. సిగ్నేచర్ బోల్డ్ లిప్ కలర్‌తో స్టైలిష్ లుక్‌ని వందశాతం ఫుల్ ఫిల్ చేసింది పీసీ. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఫోటోలలో తన ప్రియమైన స్నేహితురాలు తమన్నా దత్ కూడా పాస్టెల్ చీరను ధరించి కనిపించింది. %-%బెర్రీస్ అండ్ క్రీమ్%-% అనే క్యాప్షన్ ని ఈ చీరకు ఇచ్చింది. చాలా సంవత్సరాలుగా ప్రియాంక మనీష్ డిజైన్‌లను ఉపయోగిస్తోంది. అతడు రూపొందించే అద్భుతమైన డిజైనర్ దుస్తుల్లో చీరకు స్థిరమైన స్థానం ఉంది. దోస్తానా చిత్రంలోని -దేశీ గర్ల్ - పాటలో పీసీ ధరించిన ఖరీదైన చీరను మనీష్ రూపొందించాడు. నీలం ఉపాధ్యాయతో నిశ్చితార్థం చేసుకున్న ప్రియాంక సోదరుడు ఏప్రిల్ 2024లో రోకా వేడుకను జరుపుకున్నారు. ఈ వేడుకకు ప్రియాంక, నిక్ జోనాస్ , వారి కుమార్తె మాల్తీ మేరీ చోప్రా జోనాస్ హాజరయ్యారు.



# చూపు తిప్పనివ్వని 'రంగబలి' హీరోయిన్





మోడలింగ్ చేస్తూ 2019 లో ఎంటీవీ సూపర్ మోడల్ ఆఫ్ ది ఇయర్ లో నాల్గవ స్థానంలో నిలిచి అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ యుక్తి తరేజా. మోడల్ గా చాలా కాలంగా పలు కమర్షియల్స్ లో నటిస్తూ ఉన్న ఈ అమ్మడికి తెలుగు లో నాగ శౌర్య హీరోగా నటించిన రంగబలి సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఆ సినిమా కమర్షియల్ గా నిరాశ పరచడంతో యుక్తి తరేజా కి పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఆమె సోషల్ మీడియా ద్వారా తన అందమైన ఫోటోలను షేర్ చేస్తూ మళ్లీ ఆఫర్ల కోసం ప్రయత్నాలు చేస్తోంది. హర్యానా సమీపంలోని కైతల్ ప్రాంతంలో 2000 సంవత్సరంలో పర్వీన్ తరేజా, రీటా తరేజాలకు జన్మించిన యుక్తి తరేజా మోడల్ గా దక్కించుకున్న గుర్తింపు కారణంగా ఇమ్రాన్ హష్మి చేసిన లూట్ గయే మ్యూజిక్ ఆల్బం లో కనిపించింది. ఆ పాటలో స్క్రీన్ స్పేస్ తక్కువ ఉండటం వల్ల ఈమె కెరీర్ కి ఆ పాట కూడా పెద్దగా హెల్ప్ అయ్యింది లేదు. అయితే ఆ పాట వల్ల పలు ఆఫర్లు ఈ అమ్మడికి వచ్చాయి. మోడల్ గా మరింగా బిజీ అయ్యిందని ఆమె సన్నిహితులు అంటూ ఉంటారు. తాజాగా సోషల్ మీడియాలో అందమైన ఫోటోను షేర్ చేసింది. వైట్ టాప్ తో బ్లూ డెనిమ్ జీన్స్ షార్ట్ తో కన్నుల విందు చేసే విధంగా యుక్తి తరేజా కవ్విస్తూ ఉంది. ఈ స్థాయి అందం కు టాలీవుడ్ లో తగిన గుర్తింపు రావడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తే మరి కొందరు మాత్రం చూపు తిప్పుకోనివ్వని ఈ అమ్మడి అందంకు ఇప్పుడు కాకున్నా ముందు ముందు అయినా తప్పకుండా మంచి ఆఫర్లు వస్తాయనే అభిప్రాయంను వ్యక్తం చేస్తూ ఫోటోలను లైక్ చేస్తూ తెగ కామెంట్స్ చేస్తూ షేర్ చేస్తున్నారు. గత సంవత్సరం ప్రేక్షకుల ముందుకు వచ్చిన రంగబలి సినిమాకు పవన్ బసంశెట్టి దర్శకత్వం వహించాడు. సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై నిర్మించాడు. విభిన్నమైన టైటిల్ తో వచ్చిన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి తిరస్కరణ ఎదురైంది. ఈ సినిమా లో నాగ శౌర్య, యుక్తి తరేజాలతో పాటు సత్య, షైన్ టామ్ చాకో, శరత్ కుమార్ మురళి శర్మ ఇంకా ప్రముఖ నటీనటులు నటించారు. కథ విషయంలో నిరాశ పరచినా కూడా కొన్ని పాత్రలు బాగున్నాయనే రివ్యూలు వచ్చాయి.



# లంగావోణిలో జగతి.. నడుముతోనే స్టన్ అయ్యేలా..





తెలుగు టెలివిజన్ రంగం లో ప్రత్యేక గుర్తింపు పొందిన నటీమ ణులలో జ్యోతి రాయ్ ఒకరు. 'జగతి' పాత్రతో ప్రేక్షకులకు పరిచయమైన ఆమె, తన నటనతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చోటు సంపాదించుకుంది. ఇటీవల, జ్యోతి తన గ్లామర్ ఫోటోల ద్వారా సోషల్ మీడియాలో మరింత క్రేజ్ తెచ్చుకుంది. జ్యోతి తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, దర్శకుడు సుకు పూర్వాజ్‌తో వివాహం చేసుకుంది. తన పేరును జ్యోతి పూర్వాజ్‌గా మార్చుకున్న ఆమె, కొత్త పేరుతోనే కాదు, కొత్త లుక్‌తో కూడా ఆకట్టుకుంటోంది. కొన్ని రోజుల క్రితం మినీ డ్రెస్సులో ఆమె షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, ఆమె అందానికి ఫ్యాన్స్ ఫిదా అయిపోయారు. ఇక లేటెస్ట్ గా అమ్మడు నల్లని రంగు లంగా వోణిలో అందంగా దర్శనమిచ్చింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ డ్రెస్సులో కనిపించిన జ్యోతి ఈ లుక్ లో ఇంకా అందంగా ఉందంటూ ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇంటర్నెట్‌లో జ్యోతి ఫోటోలను చూసిన అభిమానులు ఆమె స్టైల్, గ్లామర్ గురించి ప్రశంసలు కురిపిస్తున్నారు. మరింత అందంగా కనిపిస్తున్న ఆమె టాటూలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫ్యాన్స్ ఆమె లుక్‌పై పాజిటివ్ రియాక్షన్లు ఇస్తున్నారు. అభిమానులను ఆకట్టుకుంటూ జ్యోతి తన కెరీర్‌లో కూడా బిజీగా ఉంది. టెలివిజన్‌లో 'గుప్పెడంత మనసు' సీరియల్ ద్వారా పాపులారిటీ పొందిన ఆమె, వెబ్ సిరీస్‌లు, సినిమాల్లోనూ తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రస్తుతం జ్యోతి తన భర్త సుకు పూర్వాజ్‌తో కలిసి ప్రముఖ చిత్ర దర్శకుడు రూపొందిస్తున్న 'ఏ మాస్టర్ పీస్' చిత్రంలో కీలక పాత్రలో నటిస్తోంది.పాటు, తన ఈ చిత్రం విజయవంతమైతే, జ్యోతి కెరీర్‌లో కీలక మలుపు తిరగవచ్చు. గ్లామర్‌తో నటనతో కూడా ప్రేక్షకులను మెప్పించడానికి జ్యోతి కృషి చేస్తోంది. తెలుగులో హీరోయిన్‌గా స్థిరపడాలని లక్ష్యంగా పెట్టుకున్న ఈ నటీమణి, భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు.

## సామ్ ఏంటి ఇలా మారిపోయింది? ఏం జరుగుతోంది?



స్టార్ హీరోయిన్ సమంత.. ఈ మధ్య వార్తల్లో బాగా నిలుస్తోంది. మయోసైటిస్ బారిన పడ్డ తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన ఆమెను మళ్లీ సిల్వర్ స్క్రీన్ పై చూసేందుకు అభిమానులు ఎంతగానో వెయిట్ చేస్తున్నారు. అయితే అమ్మడు ఎప్పుడో పూర్తి చేసిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ మరికొద్ది రోజుల్లో స్ట్రీమింగ్ కానుంది. తన బ్యానర్ పై ఓ సినిమాను అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. మరిన్ని ప్రాజెక్టుల విషయంలో చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది సమంత. తన ఫ్యాన్స్ కోసం ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసుకుంటోంది. హెల్త్ కు సంబంధించిన పలు విషయాలు పోస్ట్ చేస్తుంటుంది. అదే సమయంలో ఈ మధ్య ఓ స్పెషల్ అప్డేట్ అని చెప్పి.. పికిల్ బాల్ లీగ్ లో చెన్నై ఫ్రాంచైజీని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. అప్పుడు సామ్.. డెనిమ్ జీన్స్, బ్లాక్ కలర్ పోలో టీ షర్ట్ లో కాస్త ఫిట్ గా కనిపించింది. కానీ ఆమె బాగా సన్నబడిందని నెటిజన్లు కామెంట్స్ పెట్టారు. ఇటీవల ముంబైలో జరిగిన అనామికా ఖన్నా %శ ఎడవీ% కలెక్షన్ లాంచ్ ఈవెంట్ లో బ్లాక్ కలర్ డ్రెస్ లో సమంత తళుక్కుమంది. ఫాబ్రిక్ పెయింట్ డిజైన్ డ్రెస్ అదిరిపోయినా.. సామ్ పిక్స్ చూసి మాత్రం షాకయ్యామని ఫ్యాన్స్ చెబుతున్నారు. పూర్తిగా ఆమె మారిపోయినట్లు కనిపిస్తోందని అంటున్నారు. అదేంటి ఎందుకు అలా అయిపోయిందని కామెంట్స్ పెడుతున్నారు. ఒక్కసారిగా బాగా వెయిట్ తగ్గడం చూస్తుంటే షాకింగ్ గా ఉందని అంటున్నారు. సామ్ ఫేస్ లో అప్పటి గ్లో కనిపించడం లేదని చెబుతున్నారు. ఒక్కొక్కరు ఒక్కోలా రెస్పాండ్ అవుతున్నారు. పర్సనల్ రీజన్ వల్ల సన్నబడిందా, లేక మయోసైటిస్ చికిత్సలో భాగంగా స్లిమ్ అయిందా అని అనుమానపడుతున్నారు. మరికొందరు సన్నబడినా.. హెల్దీగా ఉంటే చాలని చెబుతున్నారు. ఏదేమైనా సామ్ కొత్త లుక్ చూసి మాత్రం ఒక్కసారిగా అంతా షాకైనట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో సమంత కొత్త పిక్స్ తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఇక సామ్ కెరీర్ విషయానికి వస్తే.. బాలీవుడ్ స్టార్ హీరో వరుణ్ ధావన్ తో కలిసి చేసిన సిటాడెల్ వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో నవంబర్ 7వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. అందుకు సంబంధించిన ప్రమోషన్స్ త్వరలో స్టార్ట్ కానున్నాయి. తన బర్త్ డే రోజు అనౌన్స్ చేసిన మా ఇంటి బంగారం మూవీలో లీడ్ రోల్ లో నటిస్తూనే ప్రొడ్యూస్ చేయనుంది సమంత. మరి ఈ సినిమాతో ప్రేక్షకుల ముందుకు ఆమె ఎప్పుడు వస్తుందో వేచి చూడాలి.

Printed , Published and Owned by POLAGONI ALIVELU, and Printed at Smilys Online, 6-7-48, Vanasthalipuram, Shopping Complex, Rangareddy-500070. Telangana State and Published from 17-10-25, Plot No.H.No. 4-136/12, Turkayamjal Journalist Colony, Rangareddy501510, Telangana State. Editor: POLAGONI ALIVELU. PRGI No. TGTEL/25/A3190. Phone No: +91 7989151815